అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 06 ఫిబ్రవరి 2025 పేజీలు : 04

ప్రచారంలో మాటిచ్చా..పల్లెకు బాట వేసి వచ్చా..!!

- త్వరలో రూ.8 కోట్లతో బూదిలి వంతెన నిర్మాణం - రూ.1.4 కోట్లతో నిర్మించిన మేరెడ్డిపల్లి బిటి రోడ్డును ప్రారంభించిన మంత్రి
- ఇచ్చిన హామీని నెరవేర్చా..మేరెడ్డిపల్లికి రోడ్డు నిర్మించా - గోరంట్లలో రూ.6 కోట్లతో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం
- సిఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు - అభివృద్ధిపై చర్చకు రెడీ..రాష్ట్ర బిసి సంక్షేమశాఖామంత్రి సవిత

రిబ్బన్ కత్తిరించి రోడ్డును ప్రారంభిస్తున్న మంత్రి సవితమ్మ

ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న మంత్రి సవితమ్మ

గోరంట్ల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

ప్రభుత్వాలు ఎన్ని వచ్చినా నేతలు ఎందరో మారినా మారుమూల గ్రామానికి రోడ్డు వేసిన నాయకుడే లేడని గత ఎన్నికల ప్రచారంలో గ్రామస్తులు నా దృష్టికి తెచ్చారని ఎన్నో ఏళ్లుగా రోడ్డుకు నోచుకోని గ్రామానికి ప్రభుత్వం ఏర్పడిన 8 నెలల్లోనే మారుమూల గ్రామమైన గోరంట్ల మండలం మేరెడ్డిపల్లికి 1.14 కోట్ల నిధులు వెచ్చించి రోడ్డు పనులు పూర్తి చేసి ప్రారంభించామని కూటమి ప్రభుత్వం అభివృద్ధికి ఇదే నిదర్శనమని రాష్ట్ర బిసి సక్షేమశాఖామంత్రి సవితమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వెంట మండల కన్వీనర్ సోమశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి అశ్వత్థరెడ్డి, మండలపల్లి సర్పంచు ప్రమీలమ్మ, ముసలిరెడ్డి, పట్టణ కన్వీనర్ రఘునాథ్‌రెడ్డి, స్థానిక నాయకులు సుబ్బారెడ్డి, మాజీ వైస్ఎంపిపి భాస్కర్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి గోపాల్‌రెడ్డి, డీలర్ కన్నారెడ్డి, చింత గోపాల్‌రెడ్డి, పచ్చ అశోక్, మాజీ సర్పంచు సుధాకర్‌రెడ్డి, బాలకృష్ణచౌదరి, నరేష్, ఉత్తమరెడ్డి, నిడిమామిడప్పలతో పాటు తహశీల్దార్ మారుతిప్రసాద్, ఎంపిడిఒ నరేంద్రకుమార్, జనసేన నాయకులు మండల కన్వీనర్ సంతోష్, జిల్లా కార్యదర్శి సురేష్, కావేరి, బిజెపి మండల కన్వీనర్ లక్ష్మినారాయణ, నియోజకవర్గం కన్వీనర్ బొట్టు శ్రీనివాసలు, టిడిపి నాయకులు గుమ్మయ్యగారిపల్లి హరి, బెల్లాలచెరువు చంద్ర, కొత్తపల్లి నరసింహులు, గిరిధర్‌గౌడ్, కసిరెడ్డిపల్లి రాజారెడ్డి, అజంతుల్లా, పసుపులేటి శ్రీనివాసులు కుమార్, ఉమర్‌ఖాన్, కిషోర్‌రాయల్, నరేంద్రరాయల్, మనోహర్, వృషభ, చాంద్‌బాష, జయరాం, మెడికల్‌స్టోర్ శ్రీనివాసులు, డీలర్లు శంకర, రమేష్, మల్లేష్, గాజులవాండ్లపల్లి చంద్రశేఖర్, సాగునీటి సంఘం చైర్మన్ గాజుల వేణుగోపాల్, కరావులపల్లి జితేంద్రనాయక్, సీనాంపల్లి రవిమోహన్, బూదిలి గంధం బాలాజీ, బ్రహ్మచారి, ఈడిగ రవి, రంగయ్య, గౌనివారిపల్లి తిరుపాల్, కమ్మలవాండ్లపల్లి పసుపులేటి శ్రీనివాసులు, గంగంపల్లి నరసింహులు, రుద్రప్రకాష్, బొబ్బిలి రామ్మోహన్, వాల్మీకి సోమశేఖర్, గాజుల రమేష్, టిడిపి మహిళా నాయకురాలు నాగమణి, బిజెపి నాయకులు లక్ష్మీదేవమ్మ, ముంతాజమ్మ, గుమ్మయ్యగారిపల్లి ప్రకాష్, వివిధ శాఖల అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక నాయకులు, అధికారుల సమక్షంలో బుధవారం రిబ్బన్ కత్తిరించి బిటి రోడ్డును ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని రచ్చకట్ట వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సవితమ్మ మాట్లాడుతూ..

త్వరలో రూ.8 కోట్లతో చిత్రావతి నదిపై వంతెన నిర్మాణం

మండలంలోని బూదిలి గ్రామం వద్ద గత చిత్రావతి నదిపై 8 కోట్లతో నూతన వంతెన నిర్మించబోతున్నట్లు మంత్రి బిసి, చేనేతజౌళిశాఖామంత్రి ఎస్.సవితమ్మ తెలిపారు. రాష్ట్రంలో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిపై తాను చర్చకు సిద్ధమని వైసిపి నాయకులకు మంత్రి సవాల్ విసిరారు. గోరంట్ల మండలంలోని మేరెడ్డిపల్లిలో 1.14 కోట్లతో నిర్మించిన బిటి రోడ్డును బుధవారం మంత్రి సవితమ్మ ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవితమ్మ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడి ఆశీస్సులతో సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రమంతటా అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. గోరంట్ల మండలంలో 6 కోట్ల ఉపాధి హామీ నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తున్నామన్నారు. గోకులాల షెడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసిందని, ఉచిత ఇసుక, మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందచేస్తున్నామన్నారు. జగన్ చీకటి చట్టం ల్యాండ్ టైటిల్‌యాక్ట్‌ను రద్దు చేశామన్నారు. నిరంతరం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ ప్రజలు తమపై వుంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నామన్నారు. త్వరలో 8 కోట్లతో బూదిలి వంతెన నిర్మించబోతున్నట్లు మంత్రి సవితమ్మ తెలిపారు.

అభివృద్ధిపై చర్చకు రెడీ :

జగన్ ఐదేళ్ల పాలనలో, సిఎం చంద్రబాబునాయుడు ఏడు నెలల కాలంలో చేపట్టిన అభివృద్ధిపై చర్చకు తాను సిద్ధమని మంత్రి సవితమ్మ స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగానైనా, నియోజకవర్గస్థాయిలోనైనా అభివృద్ధిపై చర్చకు తాను రెడీగా వున్నానన్నారు. రాజకీయ స్వలాభంతో కొన్ని వలస పక్షులు వస్తూ పోతుంటాయని ఈ విషయం తెలిసే నియోజకవర్గం ప్రజలు తనకు అత్యధిక మెజార్టీ ఇచ్చారన్నారు. జగన్ అసమర్థ పాలనను చూసే ప్రజలు వైసిపికి 11 సీట్లకు పరిమితం చేశారన్నారు. గత ఐదేళ్ల పాలనలో జగన్‌రెడ్డి ఏనాడు మీడియా ముందుకు రాని విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి తాళలేక జగన్ అవాక్కులు చవాక్కులు పేలుతున్నారన్నారు. జగన్ అసమర్థతను చూసి వైసిపికి చెందిన కీలక నేతలంతా ఆ పార్టీ నుండి బయటకొస్తున్నారని ఓ ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. కొందరు నేతలు వేరు పార్టీలోకి చేరితే ఇంకొందరు రాజకీయ సన్యాసం తీసుకుంటున్నారని తెలిపారు.

రోడ్డు నిర్మించి మీ గ్రామానికి వచ్చా :

అంతకుముందు మేరెడ్డిపల్లిలో 1.14 కోట్లతో నిర్మించిన బిటి రోడ్డును మంత్రి సవితమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ గత ఎన్నికల ప్రచార సమయంలో మేరెడ్డిపల్లికి వచ్చినప్పుడు గ్రామస్తులు రోడ్డు వేయాలని కోరిన విషయాన్ని గుర్తుచేశారు. ఇచ్చిన హామీకి కట్టుబడుతూ బిటి రోడ్డు నిర్మించి గ్రామానికి వచ్చినట్లు మంత్రి తెలిపారు. గ్రామంలో వున్న సమస్యలకు త్వరలోనే పరిష్కారం చూపుతామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సిఐ శేఖర్ గట్టి బందోబస్తు నిర్వహించారు.

వైసిపి నుండి టిడిపిలో చేరిన మేరెడ్డిపల్లి వాసులు :

గ్రామ పర్యటనకు విచ్చేసిన మంత్రి సవితమ్మ సమక్షంలో మేరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పలువురు వైసిపి శ్రేణులు మంత్రి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారికి మంత్రి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఇండియా గా
అనంతను తయారు చేయడమే లక్ష్యం

- బ్రాండ్ అనంతపురం సృష్టించేందుకు కృషి చేయాలి - అనంత ఉద్యాన సమ్మేళనంలో రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి

అనంత ఉద్యాన సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు

అనంతపురం, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త బ్యూరో

"ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఇండియా"గా అనంతపురం జిల్లాలో తయారు చేయడమే లక్ష్యమని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. అనంతపురం నగరంలోని బళ్లారి రోడ్ లో ఉన్న ఎంవైఆర్ కన్వెన్షనల్ హాల్ లో బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో అనంత ఉద్యాన సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ అనంత ఉద్యాన సమ్మేళనం కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన 13 స్టాల్స్ ను మంత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, తాడిపత్రి మున్సిపల్ చైర్ పర్సన్ జెసి.ప్రభాకర్ రెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (హార్టికల్చర్, అగ్రికల్చర్, ఫిషరీస్) వ్యవసాయం సహకార శాఖ బి.రాజశేఖర్ ఐ.ఏ.ఎస్, ఎపి. డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ సెరికల్చర్ డా. కే.శ్రీనివాసులు ఐఏఎస్, ఎపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సిఈఓ డా.శేఖర్ బాబు ఐ.ఎఫ్.ఎస్., జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిస్ట్రిక్ ఫారెస్ట్ ఆఫీసర్ విగ్నేష్ అప్పవు ఐ.ఎఫ్.ఎస్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలైట్ బయో టెక్నాలజీస్, సీనాగ్రో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డిజిటల్ గ్రీన్, సంకల్ప్ రిటైల్ స్టోర్, రామ డ్రిప్ సిస్టమ్స్, కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, బాయర్ క్రాఫ్ సైన్స్ లిమిటెడ్, జిఎం పవర్ సిస్టమ్స్, ఎకో జెన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఇఫ్కో, ఫసల్, మొబిటెక్ వైర్లెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, నెట్ ఫిమ్ ఇరిగేషన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు తమ ఉత్పత్తులను స్టాల్స్ నందు ప్రదర్శించగా, వారి ఉత్పత్తులు రైతులకు ఏ విధంగా ఉపయోగపడతాయో ఆ సంస్థల ప్రతినిధులు మంత్రి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేలు, వ్యవసాయం సహకార శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఎపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సిఈఓ, జిల్లా కలెక్టర్ లకు వివరించారు.. ఈ కార్యక్రమంలో వర్చువల్ గా జిల్లా ఇన్చార్జ్ మంత్రి మరియు రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీజీ.భరత్, అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, ఐఆర్టిఎస్, హైదరాబాద్ కంటైనర్ కార్పొరేషన్ సీనియర్ జనరల్ మేనేజర్ ఆఫీసర్ అనితా బారక్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడానికి స్ఫూర్తి అని, ఈ కార్యక్రమాన్ని రైతులకు అంకితం చేస్తున్నామన్నారు. రైతాంగం జీవితంలో మార్పు తీసుకురావాలని తమ ప్రధాన ఉద్దేశం అని, ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల జిల్లా కలెక్టర్ని

మిగతా 4లో..

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు డాక్టర్ శైలజానాథ్ వైసిపి గూటిలోకి..?

- రేపే వైఎస్.జగన్ సమక్షంలో చేరనున్నారా....?

అనంతపురం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి డా.సాకే శైలజానాథ్ వైసీపీ గూటిలోకి చేరేందుకు రంగం సిద్ధమైందని సమాచారం. ఈ నెల 7వ తేదిన విజయవాడలోని వైసీపీ కేంద్ర కార్యాలయం తాడేపల్లిలో వైసిపి అధ్యక్షులు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైసిపిలోకి డాక్టర్ శైలజానాథ్ చేరే అవకాశాలు ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. డా.శైలజానాథ్ వైసిపిలో చేరితో శింగనమల వైసిపి రాజకీయం రసవత్తరం కానుంది. వైసిపిలో కీలకంగా పని చేసిన రాష్ట్ర విద్యాశాఖ మాజీ సలహాదారుడు ఆలూరు సాంబశివారెడ్డి, సతీమణి జొన్నలగడ్డ పద్మావతి గత ప్రభుత్వంలో వైసీపీ తరపున ఎమ్మెల్యేగా కొనసాగింది. గత ప్రభుత్వంలో ఆలూరు సాంబశివారెడ్డికూడా రాష్ట్రస్థాయిలో వైఎస్.జగన్‌కు సన్నిహితంగా మెలిగారు. అయితే 2024 శాసనసభ ఎన్నికల్లో మాదిగ సామాజిక వర్గానికే టికెట్ ఇవ్వాలని వైసిపి అధ్యక్షులు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయించడంతో ఆలూరు సాంబశివారెడ్డి, తనకు సన్నిహితుడుకి టికెట్ ఇప్పించినప్పటికీ టిడిపి గాలిలో ఓటమి పాలు కావడం, బండారు శ్రావణి టిడిపి తరుపున ఎమ్మెల్యేగా గెలుపొందిన విషయం తెలిసిందే. గత ఎన్నికల్లోనే డాక్టర్ శైలజానాథ్ వైసిపిలోకి వచ్చి

డాక్టర్ శైలజానాథ్

శింగనమల నుంచి వైసిపి తరపున బరిలో దిగాలని ఆశించారు. అయితే ఆయన ప్రయత్నాలు నెరవేరలేదు. డా.సాకే శైలజానాథ్ 1964 మార్చి 28వ తేదిన ధర్మవరంలో జన్మించారు. డా.శైలజానాథ్ ఎంబిబిఎస్ కూడా పూర్తి చేశారు. అనంతపురంజిల్లా శింగనమల నియోజకవర్గం నుంచి ఐదు సార్లు కాంగ్రెస్ తరపున పోటీ చేసి రెండు సార్లు గెలుపొందారు. 2004, 2009లో శింగనమల నుంచి కాంగ్రెస్ తరపున గెలిచారు. కిరణ్‌కుమార్‌రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్ర ప్రాథమిక విదా య శాసనసభ వ్యవహారాల మంత్రిగా పని చేశారు. దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి, రోశయ్యలు సీఎంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీలోనే విప్‌గా పని చేసి కాంగ్రెస్ తరపున తనదైన వాయిస్‌ను వినిపిస్తూ వచ్చారు. మారిన తాజా రాజకీయాల్లో డా.సాకే శైలజానాథ్ వైసిపి తీర్థం పుచ్చుకునేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. వైసీపీ బలోపేతం కోసం వైసిపిలోని కొందరు జిల్లా నాయకులు డాక్టర్ శైలజానాథ్‌ను పార్టీలోకి చేర్చుకునేందుకు గట్టిగా సన్నాహాలు చేసినట్లు, ఆ మేరకు డాక్టర్ శైలజానాథ్ కూడా సానుకూలంగా వైసిపిలోకి వచ్చేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది.

అధికారం..అరాచకం..!

- క్షేత్రసహాయకునిపై ఒత్తిడిచేసి రాజీనామా చేయించిన తెదేపా నాయకులు
- క్షేత్రసహాయకుల సమావేశంలోకి దౌర్జన్యంగా చొరబడిన తెదేపా శ్రేణులు
- ఆక్షేపించకపోగా అరాచకానికే వంతపాడిన ఏపీవో రమేష్

ఏపీవో ఎదుటే ఒత్తిడి చేసి క్షేత్రసహాయకునితో రాజీనామా చేపిస్తున్న తెదేపా నాయకులు,

ఎఫ్ఏ ధనుంజయ

యాడికి(తాడిపత్రి), ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

అధికారంలో ఉన్నామనే అహంకారం అరాచకం సృష్టిస్తోంది. మాట వినకపోతే మర్యాద ఉండదంటూ అధికార పార్టీ నాయకులు బెదిరింపులకు తెగపడుతున్నారు. యాడికి ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టు కోసం తెదేపా శ్రేణులు బుధవారం దౌర్జన్యానికి దిగడం ఆందోళన రేకెత్తించింది. అధికార పార్టీ నాయకుల బెదిరింపులకు జడిసి యాడికి ఫీల్డ్ అసిస్టెంట్ ధనుంజయ సమీక్షా సమావేశంలోనే ఏపీవో సమక్షంలోనే రాజీనామా చేయాల్సి రావడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకంలో బినామీ కూలీల నమోదు సునామీలా మారడంతో అందరి దృష్టి ఈ పోస్టు మీదనే పడుతోంది. అందులో భాగంగానే బుధవారం దౌర్జన్యపు రాజీనామా చోటు చేసుకుంది. యాడికిలోని మండల పరిషత్ సమావేశ భవనంలో ఏపీవో రమేష్ ఆధ్వర్యంలో వారాంతపు సమీక్షా సమావేశం జరుగుతుండగా ఉన్న ఫలంగా తెదేపా మండల కన్వీనరు రుద్రమ నాయుడు పదుల సంఖ్యలో తెదేపా శ్రేణులను వెంట పెట్టుకొని దౌర్జన్యంగా ప్రవేశించాడు. సదరు సమావేశంలోకి ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులకు మినహా ఎవరికీ ప్రవేశం లేదు. అయినా ఆ తెదేపా నాయకుడు సమావేశంలోకి ప్రవేశించినప్పటికీ ఏపీవో ఎలాంటి ఆక్షేపణ చెప్పకపోవడం, అధికార పార్టీ శ్రేణులను గుంపుగా తన చుట్టూ కూర్చోబెట్టుకొని వారి దౌర్జన్యానికి సహకరిస్తున్నట్లు ఏపీవో వ్యవహరించిన తీరును సామాజిక మాధ్యమాల్లో వీక్షించిన వారు ఇదేమి బరితెగింపు అని ముక్కున వేలేసుకున్నారు. మరో ముగ్గురు క్షేత్ర సహాయకులు కూడా రాజీనామా చేయాల్సి ఉందని, వారు కూడా రాజీనామా చేయకపోతే మర్యాద దక్కదని సమావేశానికి హాజరైన తెదేపా నాయకులు పేర్కొనడంతో కొందరు క్షేత్రసహాయకులు ఆ నాయకులతో వాగ్వాదానికి దిగారు. ఎట్టకేలకు రాజీనామా చేయాలంటూ ఫీల్డ్ అసిస్టెంట్ ధనుంజయపై ఒత్తిడి తేవడమే గాక, రాజీనామా పత్రాన్ని ఏపీవో ఎదుటే తెదేపా నాయకుడు రాసి బలవంతంగా రాజీనామా చేయించారు. ప్రాణభయంతో బయటికి వచ్చిన సదరు ఫీల్డ్ అసిస్టెంట్ మీడియాతో మాట్లాడుతూ తెదేపా కన్వీనరు రుద్రమనాయుడు తన అనుచరులతో దౌర్జన్యంగా సమావేశంలోకి ప్రవేశించి దుర్భాషలాడుతూ ప్రభుత్వం మారినందున నీరు రాజీనామా చేయాల్సిందే అంటూ, నిన్ను బయటికి కూడా పంపించేది లేదంటూ దౌర్జన్యం చేశారంటూ వాపోయాడు. కర్నూలు జిల్లా ఆలూరు మండలం అరికెర ఫీల్డ్ అసిస్టెంట్ దారుణ హత్య మరువక ముందే యాడికిలో ఫీల్డ్ అసిస్టెంట్‌పై మరో దౌర్జన్య సంఘటన చోటు చేసుకోవడం స్థానికంగా తీవ్ర ఆందోళన రేకెత్తించింది. దీనిపై ఏపీవో రమేష్ స్పందిస్తూ అంతమంది మాకుమ్మడిగా ప్రవేశించడంతో ఏమీ మాట్లాడలేని పరిస్థితి నెలకొందని పేర్కొనడం గమనార్హం.

టమోటో, మామిడి ప్రాసేసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయండి - ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:

టమోటో, మామిడి ప్రాసేసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని కళ్యాణ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు విజ్ఞప్తి చేశారు. బుధవారం అనం తపురం జిల్లా కేంద్రంలో అనంత హార్టికల్చరల్ సమావేశానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్‌లతో కలిసి పాల్గొ న్నారు. అనంతరం సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణదుర్గం ని యోజకవర్గంలో అత్యధికంగా ఉద్యాన పంటలు పండిస్థారని, అయినా ఇప్ప టి వరకు ఎలాంటి రవాణా, నిలువ చేసేందుకు అవసరమైన సదుపాయాలు లేకుండా ఉందని, టమోటో ధరలు రాకా నానా ఇబ్బందులు పడుతూ రోడ్ల మీద పారెస్తున్నారన్నారు. మామిడి నిలువ చేసుకోలేక నానా ఇబ్బందులు ప డుతూ వచ్చిన కాడికి దళారులను నమ్మి అమ్ముకుంటూ అప్పుల పాలువు తు న్నారని, వీటిని దృష్టిలో ఉంచుకొని స్థానికంగా రైతులను ఆదుకునేందుకు అవసరమైన కళ్యాణదుర్గం నియోజ ¯వర్గానికి టమోటో ప్రాసేసింగ్ మా మి డి చేసేందుకు అవసరమైన కోల్డ్ స్టోరే జ్‌లు, చింతపండు కోసం అవసరమై న కోల్డ్ స్టోరేజ్‌లు నియోజ కవర్గంలో మండలానికి ఒకటి చొప్పున కేటాయి ంచి మా నియోజకవర్గం అభివృద్ధికి, మా రైతులకు అండగా నిలబ డాలని ఎమ్మెల్యే అమిలినేని కోరారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమిలినేని, జ్యోతి ప్రజ్జ్వలన చేస్తున్న మంత్రి, కలెక్టర్

అంతర్జాతీయ మార్కెట్లో అనంత పేరు వినిపించాలి.... ప్రభుత్వ విప్ కాలవ

రాయదుర్గం, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:

ఉద్యాన పంటలకు అనంతపురం సుక్షేత్రంగా అంతర్జాతీయ స్థాయిలో బాసిల్లే విధంగా ఎదగాలని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివా సులు ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతపురంలోని ఎంవైఆర్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం జరిగిన హార్టికల్చర్ కాంక్లేవ్ కార్యక్రమంలో ఆయన పాలొని ప్రసంగించారు. దశాబ్దాలుగా ఉద్యాన పంటల ఉత్పత్తులకు అనంత పురం జిల్లాకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఈ ప్రాంతంలో పండించిన పండ్లను జాతీయ మార్కెట్లో ఎక్కువధర పెట్టైనా కొంటున్నా రన్నారు. ముఖ్యంగా ద్రాక్ష, నిమ్మ, చీని మార్కెట్ ఎప్పటి నుండో జాతీయ స్థాయిలో ప్రసిద్ధి పొందిన పంట ఉత్పత్తులన్నారు. అరటి, బొప్పాయి ఇటీవలన్ల పెద్ద ఎత్తున ఉత్పత్తి అవుతున్నాయన్నారు. నాణ్యత పరంగా ప్రత్యేక ముద్ర వేసుకున్న మన ఉత్పత్తులను అంతర్జాతీయస్థాయిలో తగిన గుర్తింపు కోసం ప్రయత్నాలు జరగాలన్నారు. ఇటీవలే తాడిపత్రి నుండి అరటిరైలు ప్రారంభం కావడం శుభపరిణామమన్నారు. ఇలాంటి ఆవిష్కం¯ణల ద్వారానే ప్రపం చంలోని సుప్రసిద్ధ మార్కెట్లల్లో మన దిగుబడులు మంచి ధర లబించే అవకాశం ఉందన్నారు. కేవలం డిల్లీ, బెంగళూరు, హైదరాబాద్ మార్కెట్లల్లో కాకుండా జాతీయ, అంతర్జాతీ య మార్కెట్‌లతో అనుసంధా నం చేయించాలని విజ్ఞప్తి చేశా రు. ముఖ్యమంత్రి చంద్రబా బు 2014-19లోనే ఏ ప్రాంత రైతాంగాన్ని ప్రోత్సహించడానికి హార్టికల్చర్ హబ్‌గా ప్రకటించా రన్నారు. ఆయన ఆశీస్సులతోనే రైతులు వివిధ రకాలపంటలు పండిస్తున్నారన్నారు. మరో సారి ఆయనే ముఖ్యమంత్రి కావడం ఓ రైతుల్లో ఆత్మ విశ్వాసం పెరిగిందన్నారు. రైతా ంగం ఎదుఒర్కంటున్న ఇబ్బం దులు తెలిసిన జిల్లా వ్యక్తిఆ మంత్రి కేశవ్ ఈ అంశాలపై చొరవ చూపాలన్నారు. జిల్లాలో మంచి ఉత్సాహం, తపన కలిగి న యువ అధికారుల ద్వారా అది సాధ్యమవుతుందని తాను బావిస్తు న్నానన్నారు. అంతర్జాతీ య మార్కెటింగ్‌లో అనంత బ్రాండ్ గుర్తింప బడటానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా రైతు తన ఆర్థిక అభివృద్ధి ప్రస్థానాన్ని మరింత మెరుగు పర్చుకోగ లుగుతారన్నారు.

మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కాలవ

3 వేల మంది మహిళలకు ఉపాధి శిక్షణ

- పురం అభివృద్ధికి కృషి చేస్తున్న బాలయ్య : మంత్రి సవితమ్మ

హిందూపురం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

పదేళ్లుగా మూతపడిన హిందూపురం పట్టణంలోని గుడ్డం ప్రాంతం నం దు ఉన్న చేనేత శిక్షణ కేంద్రంలో మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ కేంద్రాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ బుధవారం ప్రారంభిం చారు. కుట్టు మిషన్ పై స్వయంగా మంత్రి బట్టలను కుట్టి మహిళలను ఉత్సాహపరిచారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ హిందూ పురం నియోజకవర్గంలో 3 వేల మంది మహిళలకు కుట్టు మిషన్ ఉచిత శిక్షణ కేంద్రాన్ని ఇక్కడ ఏర్పాటు చేశామన్నారు. 60 రోజులపాటు ఉచిత శిక్షణ ముగిశాక ప్రతి ఒక్క మహిళకు కుట్టుమిషన్ ఉచితంగా ఇవ్వనున్నట్లు చెప్పారు. జాబ్ మేళా ఏర్పాటు చేసి మహిళలకు ఉపాధి కూడా కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఆనాడు ఎన్టీ రామారావు ఇక్కడ ఎమ్మెల్యేగా, ముఖ్యమ ంత్రిగా ఉన్నప్పుడు 2.5 ఎకరాల్లో చేనేత శిక్షణ కేంద్రాన్ని నెలకొల్పారని గుర్తు చేశారు. ఆ తర్వాత క్రమంలో మూతపడగా తాజాగా దీనిని పున ప్రారంభిం చామన్నారు. హిందూపురం నియోజకవర్గ అభివృద్ధికి బాలయ్య విశేషమైన కృషి చేస్తున్నారన్నారు. రూ. 65 కోట్లతో ఉపాధి హామీ పథకం కింద సిమె ంట్ రోడ్లు, డ్రైన్లు నియోజకవర్గంలో వేయడం జరు గుతోందని అన్నారు. హిందూపురం మున్సిపాలిటీ అభివృద్ధికి క

02ATP27_02ATP27.qxd 05-02-2025 PM 10:47 Page 1

వెంకటాపురం రహదారిని విస్తరించాలని వినతి

లేపాక్షి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



వినతిపత్రం అందచేస్తున్న గ్రామస్తులు

మండలంలోని వెంకటాపురం రహ దారిని బిసలమా నేపల్లి గ్రామంలో విస్తరించాలని డిప్యూటి తహశీ ల్దార్ కుమార్‌స్వా మిరెడ్డికి వెంకటా పురం గ్రామస్తులు వినతిపత్రం అంద చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో వెంకటాపురం గ్రామానికి తారురోడ్డు వేయడం జరిగిందన్నారు. అయితే బిసలమానేపల్లి గ్రామంలో రహదారి చాలా ఇరుకుగా వుండడంతో జాతీయ రహదారిపైకి వచ్చే సమయంలో ఇరువైపులా వాహనాలు కనిపించకపోవ డంతో ప్రమాదాలు జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు. వెంటనే బిసలమానేపల్లి గ్రామలో వెంకటాపురం క్రాస్ సర్కిల్ ఏర్పాటు చేయడంతో పాటు రహదారిని విస్తరించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం అభి, నాగార్జున, అశోక్, గంగాధర్, అశ్వర్థనారాయణ, ప్రకాష్, నంజుండప్ప, రఘు, నారాయణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

దివ్యాంగ క్రీడాకారునికి ఆర్థిక సాయం అందచేసిన లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రామానందన్

లేపాక్షి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

ఈ నెల 15 నుండి 18వతేదీ వరకు నేపాల్‌లో జరుగు టి-20 సిరీస్ ఆడడానికి మన దేశం టీంకు సారథ్యం వహిస్తున్న హిందూపురా నికి చెందిన దివ్యాంగుల క్రికెట్ ఇండియన్ టీం కెప్టెన్ వసంత్ కుమార్‌ను లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్ అభినందించి 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. నేపాల్‌లో జరిగే ఈ సిరీస్‌లో బాగా అడిగి విజేతగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. విజయంతో తిరిగి వచ్చిన అనంతరం మంచి బహుమతి అందచేయడం జరుగుతుందని రామానందన్ తెలియచేశారు. ఈ సందర్భంగా చైర్మన్‌కు క్రీడాకారుడు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్థిక సాయం అందచేస్తున్న కరణం రామానందన్

బ్రహ్మసముద్రంలో విద్యుత్ అదాలత్ కార్యక్రమం

బ్రహ్మసముద్రం.ఫిబ్రవరి.5. ప్రభాతవార్త

విద్యుత్ అదాలత్ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

మండల కేంద్రంనందు విద్యుత్ కార్యాలయం దగ్గర ఎడి గురురాజ్. ఆధ్వర్యంలో విద్యుత్ అదాలత్ కార్య క్రమం నిర్వహించడం జరిగింది ఈకార్య క్రమంలో ఎఈ లు బాలచంద్ర .భరత్ లైన్ ఇన్స్పెక్టర్ రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ పొలాలకు విద్యుత్ సదుపాయం కల్పించాలని ఓల్టేజ్ సమస్యతో బాధపడుతున్నామని కొందరు రైతులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో వేపులపర్తి సబ్‌స్టేషన్ నందు 5 సంవత్సరాలుగావిద్యుత్ కోతలు విధిస్తున్నారనీ గతసంవత్సరం విద్యుత్ సబ్‌స్టేషన్‌నందు ధర్నా నిర్వహించ గా కళ్యాణదుర్గండి మరియు ఏడి ఏఈ గారు వచ్చి మూడు నెలల్లో మీ యొక్క సమస్యలు పరిష్కరిస్తామని ఇంతవరకు ఏవిధమైనటువంటి చర్యలు తీసుకోలేవని కావున సత్వరం చర్యలు తీసుకోని మండలంలోని పలు గ్రామాలకు విద్యుత్ సౌకర్యం సక్రమంగా కల్పిస్తూ రైతుల పంట పొలాలకు విద్యుత్ కల్పించి. రైతులసమస్యలను తీర్చాలని కోరారు స్పందించిన. ఏడి గురురాజ్ రాయ దుర్గం నుండి క్రొత్త లైన్ న్మజూరు ఆయ్యిందన్ని తొందరలో పని ప్రారంభించి రైతులకు సమస్యలు పరిష్కరిస్తామని తెలియ చేశారు కొందరు రైతులు బోర్లువేయించుకొన్నా తమకు పంటపొలాలకు విద్యుత్. డిడి.లు సైతం కట్టిన ఇంతవరకు ట్రాన్స్ ఫార్మర్లు మెటీరియల్ ఇవ్వడం లేదని మొరపెట్టుకోగా మీసమ స్య లన్నిటిని 15 రోజుల్లో పరిష్కరిస్తామని తెలియ చేశారు. విద్యుత్ అదాలక కార్యక్రమం లో రైతుల నుండి 8 అర్జీలను తీసుకున్నట్టు అందులో రెండు అర్జీదారులకు మెటీరియల్ ట్రాన్స్ఫార్మర్ రిలీజ్ చేసుకున్న ఇంతవరకు ట్రాన్స్ఫార్మర్ గాని మెటీరియల్ గాని అందించలేదని రెండు వినతులు అందినట్టు ఏ ఈ భరత్ తెలిపారు.

తమకు న్యాయం చేయాలని మృతుని బంధువులు రోడ్డుపై బైటాయింపు...

బంధువులకు సీఐలు సర్దిచెప్పినా ససేమీర అంటూ నిరసన..

చివరకు మీకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించిన మృతుని బంధువులు.

ఆసుపత్రి మృతు నిరసన తెలుపుతున్న మృతుని బంధువులు.

రాయదుర్గం రూరల్, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:

ఈ నెల 4వ తేదీన పట్టణ సమీపంలోని ఆర్డీఓ కార్యాలయం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో భూపసముద్రం గ్రామానికి చెందిన శివమాల దారుడు మంజునాథ్ మృతి చెందిన విషయం అందరికి విధితమే. ఈ నేపథ్యంలో బుదవారం మృతుని బంధువులు తమకు న్యాయం చేయాలని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నిరసన వ్యక్తం చేశారు. మృతుని బంధువులు అనంతపురం ప్రధాన రహదారిపై దాదాపు గంట పాటు నిరసన తెలపడంతో ట్రాఫిక్ పూర్తిగా స్థంభవించింది. ఈ విషయం తెలుసుకున్న సీఐలు జయానాయక్, వెంకటరమణలు సంఘటనాస్థలానికి చేరుకొని మృతుని బంధువులకు సర్దిచెప్పినా వారు ససేమీరా అంటూ నిరసనను కొనసాగించారు. చివరికి మీకు తగిన న్యాయం చేస్తామని సీఐలు హామీ ఇవ్వడంతో మృతుని బందువులు తమ నిరసను విరమింప చేశారు.

కందులు కొనుగోలు...

డి.హీరేహాళ్, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:

రైతుల వద్ద కందులు కొనుగోలు చేస్తున్న దృశ్యం.

మండల పరిధి లోని గొడిశెలపల్లి ప్రాథమిక వ్యవ సాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో 1064క్వింటాళ్ల కందులను కొను గోలు బుధవారం చేశారు. ఇన్‌చార్జ్ తహసీల్దార్ మునివేలు, మండల తెలుగుదేశం కన్వీనర్ హనుమంతరెడ్డిలు ఈ కార్యక్రమంలో పాల్గొని మల్లికేతి వ్యవసాయ సహకార పరపతి సంఘం సిఈఓ దాదాపీర ద్వారా కొనుగోలు కేంద్రం ప్రారంభిచి రైతుల నుండి కొనుగోలు చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ క్రాప్ బుకింగ్ చేసుకొని రిజిస్టర్ చేసుకున్న రైతుల నుండి మాత్రమే కందులు కొనుగోలు చేస్తున్నట్లు సీఈఓ తెలిపారు. ఒక్కొరైతు నుండి 40క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేయడం జరుగుతుందని, ఆ రైతు వద్ద మిగిలిన కందులను తిరిగి మరుసటి రోజు కొనుగోలు చేస్తామని అందుకు సంబంధించిన నగదు రైతుల బ్యాంకు ఖాతాలకు జమా చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ రవితేజ, గ్రామ తెదేపా నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో చదివితే దేన్నైనా సాధించగలం...

- గమ్యం చేరుకోవాలంటే ముందు గమ్యం నిర్దేశించుకోవాలి..- సైంటిస్ట్ గంగాధర...

డి.హిరేహాళ్, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:

సమావేశంలో మాట్లాడుతన్న సీనియర్ సైంటిస్ట్ ఎం. గంగాధర

మండలంలోని కల్యం గ్రామంలో ఉన్న బాల మేధావి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి.ఆర్.డి.ఓ నందు సీనియర్ సైంటిస్ట్‌గా పనిచేస్తున్న ఎం.గంగాధర హజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన 10వ తరగతి విద్యార్థులతో కెరీర్ గైడెన్స్ పై సూచనలు ఇచ్చి 10వ తరగతి అనంతరం ఎటువంటి కోర్సులు తీసుకుంటే భవిష్యత్తు ఎలా ఉంటుంది అనే విషయాలపై విద్యార్థులకు వివరించి తదుపరి విద్యార్థులు ఏకాగ్రతతో ఎలా చదవాలి వాటిని ఏవిధంగా అన్వయించుకోవాలి చదివిన అంశాలు ధీర్ఘకాలం గుర్తు ఉండాలంటే మనం ఏ పద్ధతి పాటించాలనే అంశాల పై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. తర్వాత విద్యార్థులు అడిగిన ప్రశ్నలల్లో 1 జీవితంలో విజయం పోందాలంటే ఎం చేయాలి ? ఏ సబ్జెక్టును ఏ విధంగా చదవగలిగితే తోందరగా నేర్చుకుంటాము మీరు ఈ స్థాయికి ఎదగడానికి మీరు ఎవరిని ఆదర్శంగా తీసుకున్నారు. 10వ తరగతి తదుపరి ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈసీ కోర్సులు తీసుకుంటే ఎలాంటి అవకాశాలు ఉంటాయి లాంటి అనేక మైనటువంటి ప్రశ్నలకు విద్యార్థులకు సమాధానంగా జవాబులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎం.వన్నూరుస్వామి మాట్లాడుతూ వెనుకబడినటువంటి ప్రాంతం నుండి దేశం గర్వించదగ్గ సైంటిస్ట్‌గా ఎదిగిన ఎంత ఎదిగిన అంతే ఒదిన మహనీయుడు, గంగాధర్, ఇటాంటి వ్యక్తి ఈ వెనుకబడిన ప్రాంతం విద్యార్థులకు సరైనటువంటి మార్గ విర్దేశం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాటి కోటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి డి.ఎస్.పి

ఆలయ కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న డిఎస్పి హేమంత్ కుమార్

తాడిమర్రి ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త)

ఈనెల 25 26 తేదీలలో జరగబోయే శ్రీ కాటి కోటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎలాంటి గొడవలు కక్షలు కార్పన్యాలకు తావు లేకుండా వేడుకలు జరుపుకోవాలని ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు బుధవారం కాటి కోటేశ్వర స్వామిని దర్శించుకున్న డీఎస్పీ హేమంత్ కుమార్ ఎస్సై కృష్ణవేణితోకలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశ ఏర్పాటు చేశారు ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ గతంలో స్వామివారి బ్రహ్మోత్స వాల సందర్భంగా చిల్ల జానగాని అంకె కులాల మధ్య గొడవలు వల్ల ఉత్సవాలుకు ఆటంకాలు ఎదురయ్యాయని ఇప్పుడు ఇలాంటివి జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు బ్రహ్మోత్సవాల సందర్భంగా సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాడిమర్రి పోలీసులు గ్రామస్తులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

బెలుగుప్ప, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

మండల పరిధిలో ఉల్లికల్లు గ్రామానికి చెందిన నాగరాజు (38) తల్లి నాగమ్మ (60) పనుల నిమిత్తం ఆమిదాల గ్రామానికి వెళ్లి పనులను మ ఉగించుకుని ఆదివారం రాత్రి ఉల్లికల్లు గ్రామానికి కళ్యాణదుర్గం మండలం నుంచి వెళ్తున్నప్పుడు బైక్ స్కిడ్ అయి రక్తగాయాలు అయ్యాయి. వెంటనే బెలుగుప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స చేయించుకొని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేశారని, మంగళవారం రాత్రి నాగరాజు మృతి చెందినట్లు తన తల్లి నాగమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని తెలిపారు.

నేటితోకాపు, 7నబిసి కార్పొరేషన్ రుణాలకు తుది గడువు

అమరాపురం జనవరి 5 ప్రభాతవార్త

మండలంలో అర్హత కలిగిన బిసి మరియు కాపుకార్పరేషన్ రుణాలకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి వ్యక్తిగత ఎంప్లాయిమెంట్ పథకం కింద రుణాలను అందించడానికి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు ఎంపీడీవో రామారావు తెలిపారు.నేటిలోపు కాపు కార్పొరేషన్ రుణాలు పొందడానికి తుదిగడువని,7నబిసి కార్పొరేషన్ రుణాలు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు.ఆసక్తిగల అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

విజేతలుగా తిరిగి రండి

వసంత్ సన్మానిస్తున్న వేణురెడ్డి

హిందూపురం టౌన్ ఫిబ్రవరి 05 ప్రభాతవార్త

దివ్యాంగుల క్రికెట్ పోటీలు ఈనెల 15 నుండి 18వ తేదీ వరకు నేపాల్ దేశంలో జరగనున్నాయి ఈ క్రీడకు టీమిండియాకు కెప్టెన్ గా సారాత్యం వహిస్తున్న హిందూపురం పట్టణానికి చెందిన దివ్యాంగుల క్రికెటర్ వసంత్ కుమార్ ను బుధవారం వైసిపి ముఖ్య నేత వేణు రెడ్డి సన్మానించి క్రీడలో విజేతలుగా నిలిచి తిరిగి రావాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసంత్ కుమార్ ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు అనంతరం వసంత్ కుమార్ కు వేణు రెడ్డి ఆర్థిక సాయం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్,హెచ్,పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సునీల్

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్,హెచ్,పి నాయకులు

హిందూపురం టౌన్ ఫిబ్రవరి 05 ప్రభాతవార్త

రాష్ట్రీయ హిందూపరిషత్ రాష్ట్రప్రధాన కార్యదర్శిగా సునీల్‌ను నియమించి నట్లు ఆర్‌హెచ్‌పి జాతీయఅధ్యక్షుడు నారాయణస్వామి, జాతీయ ఉపాధ్యక్షుడు ఈశ్వరప్ప, రాష్ట్ర అధ్యక్షుడు నాగేంద్ర తెలిపారు బుధవారం హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని కోట్నూరు బైల ఆంజనేయ స్వామి ఆలయంలో ఆర్ హెచ్ పి రాష్ట్ర గౌరవ సలహాదారుడు వెంకటేశప్ప అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించి భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు

గుండెపోటుకు గురైన వారికి మొదటి గంట అత్యంత కీలకం..!

-హాస్పిటల్‌కు వస్తే రూ.45వేల విలువచేసే ఇంజక్షన్ ఉచితం

-ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ఎన్.వి.ఎస్.చౌదరి

-గుండెపోటు లక్షణాలు, ప్రభుత్వాసుత్రిలో చికిత్సపై రోగలకు అవగాహన

రోగులకు అవగాహన కల్పిస్తున్న ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ఎన్.వి.ఎస్.చౌదరి

ఉరవకొండ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

గుండెపోటు వచ్చాక మోదటి గంటలోపు ప్రభుత్వాసుపత్రికి వస్తే ప్రాథమిక పరీక్షలు నిర్వహించి 45వేల రూపాయలు విలువచేసే టెనెక్టెప్లెస్ ఇంజక్షన్‌ను ఉచితంగా అందించి ప్రాణాలను కాపాడటం జరుగుతుందని వైద్యాధికారి డాక్టర్ ఎన్.వి.ఎస్.చౌదరి వివరించారు. నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలోని 50 పడకల ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో రోగులకు బుధవారం గుండెపోటు లక్షణాలు-ప్రభుత్వా సుపత్రిలో అందించే వైద్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ఎన్.వి.ఎస్.చౌదరి మాట్లాడుతూ ఛాతి నొప్పి, ఎడమ భుజ ం లాగడం, ఆకస్మిక ఆయాసం, గుండె దడ, స్పృహ కోల్పోవడం లాంటివి గుండెపోటు లక్షణాలన్నారు. ఎవరికైనా గుండెపోటు వస్తే వెంటనే 108కు ఫోన్ చేస్తే వెంటనే దగ్గరలోవున్న సామాజిక ఆరోగ్య కేంద్రం, ఏరియా ఆసుపత్రి, జిల్లా ఆసుపత్రికి తీసుకెళతారన్నారు. గుండెపోటుకు గురైన వారికి ప్రాథమిక పరీక్షలు నిర్వహించి మోదటి గంటలోనే 45వేల రూపాయలు విలువచేసే ఇంజక్షన్‌ను ఉచితంగా అందించి ప్రాణాలు కాపాడటం జరుగుతుందన్నారు. అన్ని సర్వజన ఆసుపత్రుల్లో, ఎన్‌టీఆర్ వైద్య సేవ ద్వారా గుర్తింపు పొందిన ప్రైవేటు ఆసుపత్రుల్లో ఆంజియోప్లాస్టీ, బైపాస్ సర్జరీ చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. గుండెపోటుకు గురైన వారికి మోదటి గంట అత్యంత కీలకమని వెంటనే స్పందించి ప్రాణాలు కాపాడుకోవాలని డాక్టర్ ఎన్.వి.ఎస్.చౌదరి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ గంగాధర్, డాక్టర్ సాక్షి, డాక్టర్ కుముద సిబ్బంది పాల్గొన్నారు.

వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

-వైఎస్సార్‌సీపీ యువ నాయకులు వై.భీమరెడ్డి

విలేఖరులతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ యువ నాయకులు వై.భీమరెడ్డి

ఉరవకొండ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

వాల్మీకి, బోయ కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని ఆశ దిశగా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు, ఖోఖో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వై.భీమరెడ్డి కోరారు. బుధవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. ఎస్టీ జాబితాలో కలపాలని వాల్మీకి, బోయలు గత 70 సంవత్సరాలుగా పోరాటం చేస్తూ ప్రభుత్వాలను విన్నవిస్తూ వస్తున్నారన్నారు. రాష్ట్రంలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో వాల్మీకులు ఎస్టీలుగా, ఇతర ప్రాంతాల్లో బీసీలుగా ఉన్నారన్నారు. ఈ సామాజికవర్గం ఎక్కువ ఉన్న ప్రాంతం రాయలసీమ అని ఉమ్మడి కర్నూల్, అనంతపురం జిల్లాల్లో అధిక సంఖ్యలో ఉన్నారన్నారు. తమను ఎస్టీ జాబితాలో చేర్చాలని సుదీర్ఘ కాలంగా వారు ఉద్యమం చేస్తున్నారన్నారు. అయితే వీరి విజ్ఞప్తులను ఏ ప్రభుత్వమూ పట్టించుకోలేదని వాల్మీకి, బోయలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తూ వస్తున్నారన్నారు. 2017లో ప్రతిపక్ష నేతగా ఉన్న వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర మోదలైన తరువాత కర్నూల్, అనంతపురం జిల్లాలో వాల్మీకులు భారీ సంఖ్యలో అయన్ను కలిసి ఎస్టీ జాబితాలో చేర్చాలని విన్నవించారన్నారు. దీంతో 2017 డిసెంబర్‌లో హడావుడిగా అప్పటి టీడీపీ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్రానికి పంపిందన్నారు. అయితే ఇది తప్పుల తడకగా ఉందని సరిచేసి మళ్లీ పంపాలని కేంద్రం స్పష్టం చేయగా ఆ తరువాత చంద్రబాబునాయుడు ఆ అంశాన్ని చెత్తబుట్టలో పడేశారన్నారు. అయితే వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని జగన్ హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చాక ఈ మేరకు విశ్రాంత ఐఏఎస్ అధికారి శామ్యూల్ ఆనంద్ నేతృత్వంలో ఏకసభ్య కమీషన్‌ను నియమించారన్నారు. ఈ కమిటీ రాయలసీమలో పర్యటించి బోయల జీవన ప్రమాణాలు, ఆర్థిక స్థితిగతులపై అధ్యయనంచేసి ప్రభుత్వానికి, ఎస్టీ కమీషన్‌కు నివేదికను సమర్పించిందన్నారు. కమిటీ నివేదిక ఆధారంగా వాల్మీకులను ఎస్టీల్లో చేరుస్తూ ప్రభుత్వం తీర్మాణంచేసి కేంద్రానికి పంపిందన్నారు. బోయ, వాల్మీకులను ఎస్టీల్లో చేర్చే అంశంలో వైఎస్సార్‌సీపీ చిత్తశుద్ధిని చాటుకోగా ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని వై.భీమరెడ్డి ఆరోపించారు.

ఉత్తమ సర్పంచ్ పంచరత్నమ్మను అభినందించిన జిల్లా కలెక్టర్

సర్పంచ్ పంచరత్నమ్మను అభినందిస్తున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

పుట్టపర్తి (కల్చరల్), ఫిబ్రవరి 05, ప్రభాతవార్త

ఉత్తమ సర్పంచ్ అవార్డును అందుకున్న నల్లచెరువు సర్పంచ్ పంచరత్నమ్మను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అభినందించారు. ఈ మేరకు బుధవారం స్థానిక కలెక్టరేట్లో కలెక్టర్ ఛాంబర్ నందు అవార్డు గ్రహీత జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టర్ ఆమెకి అభినందనలు తెలియజేశారు. ఢిల్లీలో జనవరి 26వ గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన నల్లచెరువు సర్పంచ్ పంచరత్నమ్మ కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి చేతుల మీదుగా ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన అనేక సంక్షేమ ఫలాలను మా పంచాయతీలో చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ సమత, పంచాయతీ కార్యదర్శి నరేష్, డివిజన్ పంచాయతీ అధికారి కదిరి అంజనప్ప, తదితరులు పాల్గొన్నారు

ఏలియన్ వైరస్ వల్ల చీనీ రైతులు దిగాలు

రైతు చంద్రశేఖర్ తోటలో ఎండిపోయిన చీనీ చెట్లు

తాడిమర్రి ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త)

మండల వ్యాప్తంగా ఏలియన్ వైరస్ వల్ల వేల ఎకరాలు సాగుచేసిన చీని చెట్లు నిట్ట నిలువునా ఎండిపోతున్నాయి. చేతికి వచ్చిన పంట అందకుండా పోతుందని రైతులు వాపోతున్నారు.చీని చెట్ల మీదే ఆధారపడి జీవిస్తున్న అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.ఈ వ్యాధి వల్ల మండల పరిధిలోని చిల్ల కొండయ్య పల్లి, కునుకుంట్ల, మద్దెల చెరువు, తాడిమర్రి, వెూదుగులకుంట, శివంపల్లి పెద్దకోట్ల గ్రామాల రైతుల మీద అధిక ప్రభావం ఉంది.చీని పంటమీద ఆధారపడిన రైతు చిల్ల



మద్దుల చెరువు కృష్ణారెడ్డి తోటలో ఎండిపోయిన చీనీ చెట్లు

కొండయ్య పల్లి గ్రామంలో సింగమనేని చంద్రశేఖర్ అనే రైతు దాదాపుగా ఆరు ఎకరాల్లో సాగు చేస్తున్న 700 చీని చెట్లు సాగు చేశారు వీటిలో వైరస్ వల్ల దాదాపుగా కాపుతో ఉన్న 100 చీనీ చెట్లు ఎండిపోయాయని వాపోయాడు. అదేవిధంగా మద్దెల చెరువు గ్రామంలో కృష్ణారెడ్డి అనే రైతు 600 చెట్లు సాగు చేస్తున్నారు ఇందులో 70 చెట్ల వరకు వైరస్ వల్ల చనిపోయాయని ప్రభాతవార్తతో చెప్పాడు దీనివల్ల రైతులకు లక్షల రూపాయలు దాకా నష్టం వాటిలినట్లు బాధిత రైతులు వాపోయారు. ఈ వైరస్ ను అరికట్టి రైతులను ఆదుకోవాలని పలువురు అధికారులను రైతులు కోరుచున్నారు.

గోనెసంచుల దుకాణంలో భారీ అగ్ని ప్రమాదం

- 5 లక్షల రూపాయల ఆస్తి నష్టం

- విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం

ఉరవకొండ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



మంటలు చెలరేగిన దృశ్యం

పట్టణ బైపాస్ అనంతపురం బళ్లారి 42వ నెంబర్ జాతీయ రహదారి పక్కనగల (దేవాంగ కళ్యాణ మండపానికి ఎదురుగా ఉన్న) గోనె సంచుల దుకాణంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా బుధవారం రాత్రి భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ప్రమాదంలో 200 పైచీలకు ఘట్టాల్లో ఉన్న గోనెసంచులు మొత్తం దగ్ధమ య్యాయి. ఉన్నఫ లంగా షాపులో నుంచి మంటలు చెలరేయడం తో దుకాణం యజమా ని అగ్నిమాపక శాఖకు సమాచారం అందిం చారు. దీంతో అగ్నిమాప కశాఖ అధికారి బీ మలింగయ్య ఆధ్వర్యంలో వాహనం తో సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని దాదాపు గంటపాటు శ్రమించి మంటలు ఇతరదుకాణాలకు వ్యాపించకుండా అదుపుచేశారు. ఈ సందర్భం గా దుకాణం యజమాని కపట్రాళ్ల జాఫర్ విలేకరులతో మాట్లాడుతూ అగ్నిప్రమాదంలో 5లక్షలరూపాయల ఆస్తి నష్టం సంభవించిందని తెలిపారు.

పూర్తిగా కాలిపోయిన గోనెసంచులు

నేటితోకాపు, 7నబిసి కార్పొరేషన్ రుణాలకు తుది గడువు

కళ్యాణదుర్గం రూరల్ జనవరి 5 ప్రభాతవార్త

మండలంలో అర్హత కలిగిన బిసి మరియు కాపుకార్పరేషన్ రుణాలకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి వ్యక్తిగత ఎంప్లాయిమెంట్ పథకం కింద రుణాలను అందించడానికి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు ఎంపీడీవో జి ఎస్ రామచంద్ర తెలిపారు.నేటిలోపు కాపు కార్పొరేషన్ రుణాలు పొందడానికి తుదిగడువని,7నబిసి కార్పొరేషన్ రుణాలు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు.ఆసక్తిగల అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను వ్యతిరేకించండి

- ఎఐటియుసి జిల్లాప్రధాన కార్యదర్శి రాజారెడ్డి

అనంతపురం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త బ్యూరో

కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి డిమాండ్ చేశారు. కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ని వ్యతిరేకిస్తూ నిరసనగా జాతీయ సమితి పిలుపు మేరకు అనంతపురం నగరంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఏఐటియుసి ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దగ్ధం చేయటం జరిగింది. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్ కార్మికులకు, రైతులకు, ప్రజలకు మేలు చేసే విధంగా లేదని కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా ఉందన్నారు. కార్మికుల సంక్షేమం పూర్తిగా విస్మరించిందన్నారు. కనీస వేతనాలు ఇవ్వడం లేదన్నారు. రైతులు పండించిన పంటలకు కనీస గిట్టుబాటు ధరలు కల్పించలేదన్నారు. కార్పోరేట్ కంపెనీలకు వేల కోట్ల రూపాయలు రుణాలు మాఫీ చేస్తున్నారన్నారు. బడ్జెట్‌లో పేద ప్రజల సంక్షేమం ఊసేలేదన్నారు. లక్షల కోట్లు విలువ చేసే ప్రభుత్వ రంగ సంస్థలను వేలకోట్లు రూపాయలకు కార్పోరేట్ కంపెనీలకు ధారాదత్తం చేస్తున్నారన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదన్నారు. ఇలాంటి బడ్జెట్‌ను తిరస్కరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్‌గౌడ్, నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, నగర అధ్యక్షులు చిరంజీవి, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజు, మున్సిపల్ యూని యన్ జిల్లా

బడ్జెట్ ప్రతులను దగ్ధం చేస్తున్న దృశ్యం

కోశాధికారి వేణుగోపాల్, మెడికల్ యూనియన్ నగర కార్యదర్శి వెంకటేష్, ఆటో యూనియన్ నగర అధ్యక్షులు దుర్గా ప్రసాద్, నాయకులు నాగరాజు, రఫీ, హుసేన్, రామాంజి, కల్లూరు రామాంజి, నాయుడు, శ్రీరా ములు, సరస్వతి, నరసింహహులు, రఘు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల క్రికెట్ టోర్నమెంట్ ఫిబ్రవరి 17 నుంచి తేజా ప్రసాద్ ట్రోఫీ

- ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎపిడబ్ల్యూజెయు మచ్చా రామలింగారెడ్డి

అనంతపురం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త బ్యూరో

సీనియర్ జర్నలిస్ట్ తేజ ప్రసాద్ జ్ఞాపకార్థం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో తేజ ప్రసాద్ మెమోరియల్ క్రికెట్‌టోర్నమెంట్‌ను ఈ నెల 17వ తారీఖు నుంచి అనంతపురం నగరంలోని ఆర్డిటి మైదానంలో నిర్వహించడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుయూనియన్, ప్రెస్ క్లబ్ కమిటీ, ఆం ధ్రప్రదేశ్ జర్నలిస్ట్ డెవలప్‌మెంట్ సొసైటీ సంయుక్తంగా

నిర్వహిస్తుందని ఎపిడబ్ల్యూజెయు రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి తెలిపారు. తేజ ప్రసాద్ క్రికెట్ టోర్నమెంట్ వరుసగా 4 రోజులు పాటు మాత్రమే నిర్వహించడం జరుగుతుందని ప్రతిరోజు టోర్నమెంట్ నిర్వహి ంచడం జరుగుతుందని మచ్చా అన్నారు. ప్రెస్ క్లబ్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆజాద్, భాస్కర్‌రెడ్డి, సొసైటీ కార్యదర్శి విజయరాజు ఇతర జర్నలిస్టులు పాల్గొన్నారు. తేజ ప్రసాద్ ఇటీవలే మన మధ్య నుంచి వెళ్లిపోయారు. తేజ ప్రసా ద్ జర్నలిస్టు ఉద్యమానికి 30 ఏళ్లుగా చేసిన సేవలకు గుర్తుగా ఆయన పేరు మీద ఈ టోర్న మెంట్ నిర్వహి ంచాలని వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ నిర్ణయించి ందని జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులం దరూ ఈ టోర్నమెంట్ పాల్గొనాలని మచ్చా రామలింగారెడ్డి కోరారు. 9490 062555 నెంబర్‌లో జర్నలిస్టు డెవలప్‌మెంట్ సొసైటీ సెక్రెటరీని సంప్రది ంచాలన్నారు.

మా భూమిని ఆక్రమించారు

న్యాయం చేయాలని బాధితుల వేడుకోలు

మాట్లాడుతున్న బాధితులు

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

నగరంలోని లెక్చరర్స్ కాల నీలో ఉన్న త భూమిని దళిత సంఘాల పేరుతో కొంత మం ది ఆక్రమించారని భూ యజ మాని కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం బాధజతులు మీడి యాతో మాట్లాడుతూ.. సర్వే నెంబర్ 95/1, 2లో ఉన్న భూమిని తమ తం డ్రి 1965లో కొనుగోలు చేశారని కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దశా బ్దాలుగా తమ ఆధీనంలో ఉన్న భూమిని పేదల పేరుతో కొన్ని దళిత సంఘాలు గుడిసెలు వేసి ఆక్రమిం చారని ఆరోపించారు. ప్రీకాస్ట్ ఫెన్సింగ్ వేసిన భూమిలో ఫెన్సింగ్ ధ్వంసం చేసి, గుడిసెలు వేసుకున్నారని వాపో యారు. ఈ విషయాన్ని పోలీసులకు తెలియజేశామన్నారు. తమ భూమిని ఆక్రమించుకోవడమే కాకుం డా, తమను దుర్భాషలాడుతూ.. రెచ్చగొడుతూ, తమపైన కేసులు బనాయించే ప్రత య్నం చేస్తున్నారని కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులు, పోలీసులు జోక్యం చేసుకుని తమ భూమిని ఆక్రమ ణదారుల చెర నుంచి విడిపించాలని బాధితులు కసిరెడ్డి శ్రీనివాసరెడ్డితోపాటు కసిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, కసిరెడ్డి కృ ష్ణారెడ్డి తదితరులు వేడుకున్నారు. ఈ సందర్భంగా బాధితురాలు కన్నీటి పర్యంతమయ్యారు.

ఆనారోగ్యంతో కాంగ్రెస్ నాయకుడు పూజారి అక్కులప్ప మృతి

అనంతపురం రూరల్,ఫిబ్రవరి05ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రాచానపల్లి గ్రామ పంచాయితీ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పూజారి అక్కులప్ప ఆనారోగ్యంతో మృతిచెందారు. అక్కులప్ప మృతి చెందిన విషయంను గ్రామ నాయకుల ద్వారా తెలుసుకున్న రాచానపల్లి గ్రామ సర్పంచ్ అంజినేయులు యాదవ్,స్థానిక వైసిపి నాయకులతో కలసి పూజారి అక్కులప్ప మృతిదేహానికి పూలమాల వేసి నివాళ్ళుర్పించి మృతిని కుటుంబ సభ్య లను పరామర్శించి ఆధైర్యపడకండి మీకు మేము అండగా ఉంటామని భరోసా ఇచ్చి దహన సంస్కరాలకు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

అక్కులప్ప కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న సర్పంచ్ అంజినేయులు యాదవ్.

కేంద్ర బడ్జెట్‌లో బిజెపి రాష్ట్రానికి మొండిచేయి

బడ్జెట్ ప్రతులను తగలబెడుతున్న దృశ్యం

రాప్తాడు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం నేడు ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశలను అడియాశలు చేసినందున ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల నాయకులు పోతులయ్య మాట్లాడు తూ.. కేంద్ర పార్టీ బిజెపి మరో సారి చేసిన ఈ ద్రోహానికి వ్యతిరేకంగా నిరసన చేయాలని, సిపిఎం పార్టీ పిలుపు ఇవ్వడం జరిగిందని, కేంద్ర బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారా మన్ ప్రవేశ పెట్టారు. ఏపికి కేంద్రం మళ్లీ మొండి చేయి చూపించిందని, ప్రత్యేకహోదా, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజీ వంటి విభజన హామీలను పక్కన పెట్టిందని, విభజన చట్టం ప్రకారం వచ్చిన ఏ జాతీయ విద్యా సంస్థకు కేటాయింపులు చేయలే దని, విశాఖ రైల్వే జోన్, ఎన్ఐటి, ఐఐటి, ఐఐఎం, ట్రిపుల్ ఐటి, ఐఐఎస్ ఈఆర్, గిరిజన యూనివర్సిటీ, సెంట్రల్ యూని వర్సిటీ, దుగరాజపట్నం పోర్టు, కడప స్టీల్ ప్లాంట్, వైజాగ్ మెట్రో, ఎయి మ్స్, వెనుకబడిన జిల్లాల నిధులు, రాజధాని నిర్మాణానికి నిధు లు ఊసేలేదు, రాజధాని నిర్మాణానికి గతంలో ప్రకటించిన ప్రపంచ బ్యాంకు రుణాన్నే పదేపదే ప్రస్తావించారు. తప్ప కొత్తగా కేటాయింపు లేదు. గత బడ్జెట్‌లో రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రకాశం జిల్లాలను వెనుకబడిన ప్రాంతా లకుగాను గుర్తించిన ఒకపైసా ఇవ్వలేదు. ఈ బడ్జెట్‌లో వాటి ఊసుకూడా లేదు. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తులను కూడా కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరి ంచింది. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించాలన్నారు.

విద్యార్థులలో నులిపురుగుల నివారణకు కృషి చేయాలి. మండల పరిషత్ అభివృద్ధి అధికారి దివాకర్.

అనంతపురం రూరల్, ఫిబ్రవరి05ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలంలో 129 ప్రభుత్వ పాఠశాలు,101 ప్రైవేట్ పాఠశాలలు,41 ఏడెడ్ స్కూల్స్ ,అదే విధంగా 131 అంగన్‌వాడి కేంద్రాలు కలిసి మొత్తం 50949 మంది విద్యార్థులు ఉన్నారని వీరి అందరిలో నులి పురుగుల నివారణ కోసం పిల్లలందరికి ఈ నెల 10న నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నులిపురుగుల మందులు వైద్య అధికారులు వేయ డం జరుగుతుందని కావున ఈ కార్యక్రమాని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి దివాకర్, ఎంఈఓ వెంకటస్వామి,డాక్టర్ మనోజ్ తెలిపారు. అనంతరం వారు నులిపురుగుల నివారణ దినోత్సవం సంబందించిన గోడ పత్రికలను విడుదల చేశారు. బిసి కార్పోరేషన్ సంబందించిన సబ్సిడీ రుణాలకు దరఖాస్తు ఈ నెల 7 న పూర్తి అవుతుందని కావున ఇంక ఎవరైన అర్హులైన బిసి కులలా వారు దరఖాస్తు చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి దివాకర్ కోరారు.

నులిపురుగుల నివారణ దినోత్సవ పోస్టర్లలు విడుదల చేస్తున్న దృశ్యం.

ఫోటోరైటప్

పిఎండి1.స్టెమి చికిత్స గుండెకు భరోసా పోస్టర్లను ఆవిష్కరిస్తున్న డాక్టర్ శివకార్తీక్‌రెడ్డి.

గుండెపోటు వచ్చాక మొదటి గంటనే అత్యంత కీలకం

కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ శివకార్తీక్‌రెడ్డి

పామిడి, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త

మనిషికి మారిన జీవనశైలి, ఆహారపు అలవార్ల కారణంగా వయసుతో సంబందం లేకుండా గుండెపోటు వస్తుందని ఈక్రమంలో మొదటి గంటనే అత్యంత కీలకం అని సమీప సామాజిక ఆరోగ్యకేంద్రం, ఏరియా, జిల్లా ఆసుపత్రులకు తీసుకెళ్తే విలువైన ఇంజక్షన్ వేసి ప్రాణాలను కాపాడుతారని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ శివకార్తీక్‌రెడ్డి పేర్కొన్నారు.

సోషల్ వెల్ఫేర్ డీడీ బదిలీ ఆగినట్లేనా?

గత నెల 22న బదిలీ జీవోను విడుదల చేసిన ప్రిన్సిపల్ సెక్రెటరీ - అయినా నేటికీ బదిలీ ప్రాసీడింగ్ రాకపోవడంలో పలు అనుమానాలు - స్పష్టత లేక గందరగోళానికి గురవుతున్న అధికారులు, ఉద్యోగులు, వార్డెన్లు - స్థానికంగా నివాసం లేకుండా రోజు కర్నూల్‌కు రాకపోకలు కొనసాగిస్తున్న డీడీ

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

ఒక ప్రభుత్వ జిల్లా అధికారిని బదిలీ చేస్తూ ప్రభుత్వం జీవోను విడుదల చేసిన ఒకటి రెండు రోజుల్లో ఖచ్చితంగా సంబంధిత శాఖ డైరెక్టర్-కమీషనర్ నుండి అందుకు సంబంధించి ప్రొసీడింగ్ వస్తుంది. కానీ సోషల్ వెల్ఫేర్ డీడీ బదిలీ జీవో వచ్చి రెండు వారాలు అవుతున్నప్పటికీ నేటికీ బదిలీకి సంబంధించిన ప్రొసీడింగ్ డైరెక్టర్ నుండి రాకపోవడంతో ఆయన బదిలీ ఉన్నట్లా? లేనట్లా? అన్నది స్పష్టత లేక ఆ శాఖ అధికారులు, ఉద్యోగులు, వార్డెన్లు, సిబ్బంది గందరగోళానికి గురవుతున్నారు. అనంతపురం జిల్లా సోషల్ వెల్ఫేర్ డీడీగా ప్రతాప్ సూర్యనారాయణరెడ్డిని నియామిస్తూ ప్రభుత్వం గత ఎడాది నవంబర్ 6న జీవోను విడుదల చేసింది. దీంతో ఆయన అదే నెల 11న డీడీగా బాధ్యతలు స్వీకరించారు. అయితే ఆయన అనంతపురం జిల్లాకు రావడానికి ఇష్టం లేదని తెలిసింది. జిల్లాకు రాకముందే ఆయన నెల్లూరు జిల్లా రామాయపట్నం పోర్టు డెవలప్‌మెంట్ ఈడీగా డిప్యూటేషన్‌పై వెళ్లడానికి ప్రభుత్వానికి లెటర్ పెట్టుకున్నట్లు తెలిసింది. అందుకోసం తీవ్రంగా ప్రయత్నం చేసినట్లు సమాచారం. అంతే కాకుండా ఆయన జిల్లాకు వచ్చిన మొదట్లోనే తాను మూడు నెలల కంటే ఎక్కువ రోజులు ఉండనని ఆయనే స్వయంగా ఒక ఏఎస్‌డ బ్ల్యూవోకు చెప్పినట్లు తెలిసింది. అయితే డీడీ కోరుకునట్లు నెల్లూరు జిల్లా రామాయపట్నం పోర్టు ఈడీగా (డిప్యూటేషన్)పై బదిలీ చేస్తూ ప్రిన్సిపల్ సెక్రెటరీ కన్నబాబు గత నెల 22న జీవోను విడుదల చేశారు. అయితే ఆ మరుసటిరోజు ఆయనపై వచ్చిన అవినీతి, అక్రమాల ఆరోపణలపై వార్త దినపత్రికలో వరుస కథనాలు ప్రచురితం అయ్యాయి. ఈ విషయం ఆ శాఖ డైరెక్టర్, జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్లాయి. ఇందుకు డైరెక్టర్ స్పందించి డీడీపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామని వార్త విలేఖరికి తెలియజేశారు. ఆ తర్వాత డీడీ ఏఎస్‌డబ్ల్యూవోలు, వార్డెన్ల మధ్య పలు ఘటనలు జరిగాయి. అంతే కాకుండా డీడీపై వస్తున్న అవినీతి, అక్రమాల ఆరోపణలపై సోమవారం జిల్లా కలెక్టర్‌కు విహెచ్‌పిఎస్, ఎంఆర్‌పిఎస్, పిఎస్ఎఫ్ ఫిర్యాదు చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్‌కు కూడా ఖచ్చితంగా విచారించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే డీడీ తన బదిలీకి సంబంధించిన ప్రొసీడింగ్ రెండు వారాలు అయినప్పటికీ నేటికీ రాకపోవడంతో ఎందుకు రాలేదోనని తెలుసుకోవడానికి ఆయన గత వారంలో రెండు రోజులు సెలవు పెట్టి విజయవాడకు వెళ్లినట్లు సమాచారం. అయితే ప్రొసీడింగ్ విషయం ఆయనకు కూడా స్పష్టత రాలేదని తెలిసింది. దీంతో ఆయన బదిలీ ఉన్నట్లా? లేనట్లా అన్నది స్పష్టత లేక ఆ శాఖ అధికారులు, ఉద్యోగులు, వార్డెన్లు, సిబ్బంది గందరగోళానికి గురవుతున్నారు.

GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT
Public Services - Social Welfare Department - Guidelines - Sri. D. Pratap Suryanarayana Reddy, Deputy Director (SW), Anantapuram - Placing in personal disposal list (SW) District Department to work as Executive Director, Kurnool Women Development Corporation (WDC) for a period of one year on foreign service terms and conditions - Orders - Issued.
SOCIAL WELFARE (SERVICES) DEPARTMENT
G.O.(P) No. 8 Dated: 22-01-2025
Read the following:
1. G.O.(P) No.20, For & Rg. (SW) Dept., dt.22.12.2021
2. G.O.Ms No.2, Finance (PR.I) Dept., dt.22.01.2019.
3. From Ms Dept. WDC/PER/TRA/319 (A) (Party) Dept., Computer No. 3241221
ORDER:
In the reference 3rd read above, the SW (Party) Department have requested for posting the services of Sri Pratap Suryanarayana Reddy, Deputy Director (SW) to work as Executive Director, Kurnool Women Development Corporation (WDC) for a period of one year initially from the date of assuming charge in AP Maritime Board on usual foreign service terms and conditions stipulated in G.O.2nd read above.
2. Government after careful consideration of the matter, here by place the services of Sri. D. Pratap Suryanarayana Reddy, Deputy Director (SW), Anantapuram at the disposal of SW (party) Department to work as Executive Director, Kurnool Women Development Corporation (WDC) for a period of one year initially from the date of assuming charge in AP Maritime Board on foreign service terms and conditions as stipulated in G.O. 2nd read above.
3. The SW (Party) Department and the Director of Social Welfare, AP., Tadepalli shall take further action in relation to the above assignment.
(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)
K. KANNA RAO
SECRETARY TO GOVERNMENT
To
The SW (Party) Department,
The Director of Social Welfare, AP., Tadepalli
The District Collector, Anantapuram
The personal concerned through the DDW, AP., Tadepalli.
Copy to:
The Pr. Accountant General, A.P., Vijayawada.
The Pay & Accounts Office, A.P., Hyderabad.
The Director of Treasuries & Accounts, Andhra Pradesh, Hyderabad.
The Pr. Secretary to Governor
The P.A. to Secretary to Government (SW).
//FORWARDED// BY ORDER//
SECTION OFFICER

డీడీని బదిలీ చేస్తూ గత నెల 22న ప్రిన్సిపల్ సెక్రెటరీ కన్నబాబు జారీ చేసిన జీవో

ప్రతి రోజు కర్నూల్‌కు రాకపోకలు కొనసాగిస్తున్న డీడీ : అనంతపురం జిల్లా సోషల్ వెల్ఫేర్ డీడీ ప్రతాప్ సూర్యనారాయణరెడ్డి ప్రతి రోజు అనంతపుం నుండి కర్నూల్‌కు రాకపోకలు కొనసాగిస్తున్నారు. ఆయన కర్నూల్ నుండి అనంతపురం జిల్లాకు బదిలీ కావడం, మరో మూడు నెలలకు మరొక చోటకు బదిలీ అవుతానని భావించి కర్నూల్‌లోనే నివాసం ఉంటున్నారు. ఆయన మాత్రం జిల్లాలో డీడీగా బాధ్యతలు తీసుకున్న వెంటనే ప్రభుత్వ నిబంధనల ప్రకారంగా స్థానింగా నివాసం ఉండాలి. కానీ ఆయన మొదటి నుండి స్థానికంగా నివాసం లేకుండా వారానికి మూడు రోజులు సెలవు పెట్టి అనంతపురం నుండి కర్నూల్‌కు రాకపోకలు కొనసాగిస్తున్నారు. కొన్ని రోజులు లాడ్జీలో, నాలుగు రోజులు ఏఎస్‌డబ్ల్యూవో ఇంట్లో ఉంటూ జిల్లాలోని హాస్టల్స్ పర్యవేక్షణను గాలికి వదిలేసి తూతూమంత్రంగా పర్యవేక్షించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఆయన స్థానికంగా నివాసం లేరనే విషయం డైరెక్టర్, జిల్లా కలెక్టర్‌కు తెలిసింది. అయినా కూడా ఆయన నేటికీ ప్రతి రోజు సాయంత్రం 7 గంటలకు అనంతపురం తపోవనం సర్కిల్‌లో కర్నూల్‌కు బస్సు లేదా షేరింగ్ కారులో వెళ్లి తిరిగి మరుసటి రోజు ఉదయం 10 గంటలకు జిల్లా కార్యాలయానికి చేరుకుంటున్నారు. ఆయన ప్రతి రోజు కర్నూల్‌కు రాకపోకలు కొనసాగిస్తున్న విషయం తపోవనం సర్కిల్‌లోని సీసీ కెమెరాలను పరిశీలిస్తే తెలిసిపోతుంది.

తాత్కాలికంగా డీడీ బదిలీ ఆగినట్లే? : సోషల్ వెలే ్ఫర్ డైరెక్టర్ నుండి డీడీ బదిలీకి సంబంధించిన ప్రొసీడింగ్ రెండు వారాలు అవుతున్నప్పటికీ నేటికీ రాకపోవడం పలు అనుమానాలకు దారి తీస్తుంది. ఆయన జిల్లాకు వచ్చిన మూడు నెలలకే అవినీతి, అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో ఆ ఆరోపణలపై వార్త దినపత్రికలో వరుస కథనాలు రావడం, డీడీపై వస్తున్న అవినీతి, అక్రమాల ఆరోపణలపై మూడు రోజుల క్రితం గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్‌కు పలు సంఘాలు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలోనే ఆయన బదిలీ తాత్కాలికంగా ఆగినట్లే? అని ఆ శాఖలో తీవ్ర చర్చ జరుగుతోంది. అయితే ఆయన బదిలీ నిజంగా ఆగిందా? లేదా? అన్నది కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

అబాసు పాలవుతున్న ఏ డి సి సి బ్యాంక్ సిబ్బంది

అనంతపురం ఓల్డ్ టౌన్ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

రుణ వసూళ్ల కోసం ఏడీసీసీ బ్యాంకు ఉద్యోగులు చేసిన చర్యలు ఆ బ్యాంకు ప్రతిష్టను దిగజార్చే విధంగా ఉండి అభాసపాలు చేస్తుంది. ఉరవకొండ ఏ డి సి సి బ్యాంకు లో ఉద్యోగులు సంఘం పేరుతో రుణ వసూళ్లకు రుణ గ్రహీతల వద్దకు వెళ్లడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది బ్యాంకు ప్రధాన కార్యాలయం నుండి ఎలాంటి అనుమతి తీసుకోకుండా, బ్యాంకు రుణ వసూళ్ల కోసం నియమించిన ఉద్యోగి లేకుండా కేవలం బ్యాంకు ఉద్యో గుల సంఘం పేరుతో బ్యానర్ ను ప్రదర్శిస్తూ రుణ వసూళ్లకు వెళ్లడం ఎంతవరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇవేవీ తమకు పట్టవు అన్నట్లు ప్రధాన కార్యాలయం అనుమతి లేకుండా ఉద్యోగ సంఘం బ్యానర్లతో వసూల్లకు వెళ్లారని బ్యాంకు ప్రధాన కార్యాలయానికి సమాచారం వెల్లగా

రుణ వసూళ్ల బ్యానర్ ప్రదర్శిస్తున్న ఏడీసీసీ బ్యాంకు సిబ్బంది

బ్యాంకు సీఈవో సురేఖ రాణి బ్రాంచ్ మేనేజర్‌తో సంప్రది ంచి వసూళ్ల కార్యక్రంలో ఉద్యోగులకు ఒకరోజు వేతనాన్ని నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఉద్యోగ సంఘం పేరు తో కార్యక్రమాలు చేయదలచిన వారు ఎవరైనా సరే సెలవు దినాలలో మాత్రమే నిర్వహించాలని ఈ సందర్భంగా ఉద్యోగులు సిఈఓ సూచించారు.

ఉద్యాన సమ్మేళనంలో టిడిపి నాయకులు

అనంతపురం రూరల్, ఫిబ్రవరి 0ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం పాపం పేట పంచాయితీ బళ్లారి బైపాస్ రోడ్డులో గల ఎంవైఆర్ ఫంక్షన్ హాల్ లో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన అనంత ఉద్యాన సమ్మేళన కార్యక్రమానికి రూరల్ మండల, రాచానపల్లి పంచాయితీ టిడిపి నాయకులు సూర్యనారాయణ, , పాము రాయి రఘు,నారాయణస్వామి, జయకృష్ణ,పసల ఆదినారాయణ, కుళ్లాయి బాబు ,నారాయణ స్వామి, రామాంజి నేయులు ,ఈశ్వరరెడ్డి, శివ, మండల,గ్రామ, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉద్యాన సమ్మేళనంలో పాల్గొన్న టిడిపి నాయకులు.

స్పీడ్ స్కేటింగ్‌లో సత్తా చాటిన ఆదర్శ పాఠశాల ఆఫ్ లర్నింగ్ యువజన కాలనీ అనంతపురం అబ్బాయి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

3వ తరగతి చదువుతున్న విద్యార్థి ఎస్.కౌశిక్ తన ప్రతిభతో ఎన్నో పతకాలు సాధించాడు. జనవరి 30 నుంచి ఫిబ్రవరి 2వ తేది వరకు తమిళనాడులో జరిగిన స్పీడ్ స్కేటింగ్ నేషనల్స్ లో రజితపతకం సాధించాడు. వీరి తండ్రి యస్. హరి కృష్ణ ఒక సాధారణ టూ వీలర్ మెకానిక్‌గా పని చేస్తున్నాడు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ కె.రవీంద్రనాథ్‌రెడ్డి, డైరెక్టర్ సి.భవా నిరెడ్డి, పాఠశాల సిబ్బంది పుష్పగుచ్చంతో సత్కరించారు.

స్పీడ్ స్కేటింగ్‌లో సత్తా చాటిన విద్యార్థి

డాక్యుమెంట్లు పోయినవి

అంగజాల విజయ్, D.No.1/45, పాత కల్లూరు గ్రామము, గార్లదిన్నె, మండలం, అనంతపురము జిల్లాలో నివాసముంటున్న నేను 04.02.2025 న కోర్టు రోడ్డులో జిరాక్స్ సెంటర్ వద్ద ఒరిజినల్ డాక్యుమెంట్ నెం. 2973/1985 తేదీ 06.04.1985 పోయినవి. ఎవరికైనా దొరికినయెడల పై అడ్రస్ నందు గానీ, సెల్ : 9849322571 నెంబరుకు గానీ తెలియజేయగలరు.

In the Court of the Ist Addl. District Judge, ANANTAPURAMU
I.A. 1055/24, I.A. 1056/24, I.A. 1057/24 in O.S.No: 18/2014
Between :
Shaik Azeez and Others..Petitioners/ Plaintiffs/Proposed Plaintiffs
and
Shaik Mohammad Ali and others ...Respondants/ Defendants and Proposed Defendants
Notice to Respondant No : 14,15,16,17 and 18
R14: Nabi Rasool S/o Fakruddin
R15: S.Basha S/o Fakruddin
R16: S.Haseena W/o Riyaz
R17: S.Fareeda W/o Rahiman
R18: S.Yasmeen W/o Jeelan
All are R/at D/No. 12/1/170, Ashok Nagar, Anantapur.
పై నెంబరు కేసులో రెస్పాండెంట్లు అయిన మీ హాజరు నిమిత్తము 07/02/2025వ తేదీ ఉదయం 10.30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
D.Shyam Sunder, K.Mohan Rao
Advocates, Anantapur Cell : 9440258700

In the Court of the Ist Addl. District Judge, ANANTAPURAMU
I.A. 1046/24, I.A. 1047/24, I.A. 1048/24 in O.S.No: 73/2014
Between :
Shaik Azeez and Others..
..Petitioners/ Plaintiffs
and
Raziya Bee and others ...Respondants/ Defendants and Proposed Defendant No:23
Notice to Respondant No: 23
R23: Sharmila W/o Shaikh shah, R/at D/No. 7/90, Navaranga Talkies street, Kummara Veedhi, Tadipatri
పై నెంబరు కేసులో రెస్పాండెంటు అయిన మీ హాజరు నిమిత్తము 07/02/2025వ తేదీ ఉదయం 10.30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
D.Shyam Sunder, K.Mohan Rao
Advocates, Anantapur Cell : 9440258700

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హిందూపురము శాఖ, శ్రీ సత్యసాయి జిల్లా.
స్వాధీనత ప్రకటన
సెక్యూరిటి ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్) 2002 లోని రూల్ 8(1) క్రింద (స్థిరాస్తి కొరకు)
2002 సంవత్సరము సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 (చట్టం 54 ఆఫ్ 2002) క్రింద దిగువ సంతకందారు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హిందూపురము శాఖ (01562) శ్రీ సత్యసాయిజిల్లా** కు అధీకృత అధికారిగా ఉంటూ మరియు 2002వ సంవత్సరపు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ యొక్క రూల్-3 తో చదువుకోబడే సె

04ATP05_04ATP05.qxd 05-02-2025 PM 11:46 Page 1

మలుపులు తిరుగుతున్న నకిలీ మకిలీ విచారణ..!

యాడికి(తాడిపత్రి), ఫిబ్రవరి 5, ప్రభాతవార్తః యాడికి మండలంలో చోటు చేసుకున్న నకిలీ జనన ధృవీకరణ పత్రాలపై విచారణను అధికారులు అటకెక్కించారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. పత్రికల్లో కథనాలు వెలువడిన అనంతరం రెవెన్యూ అధికారులు కొందరు అంతర్జాల కేంద్రాల నిర్వహకులతో సమావేశం ఏర్పాటు చేసి హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా నకిలీ ధృవీకరణ పత్రాల జారీపై అంతర్గత విచారణ కొనసాగుతున్నట్లు పేర్కొనడం విశేషం. ఈ సందర్భంగా పత్రికల్లో తమదే బాధ్యత అన్నట్లు రాయడం సమంజసమేనా..మేము నకిలీవి తయారు చేయమని వారికి చెప్పింటామా..అంటూ తార్కికంగా ఓ రెవెన్యూ అధికారి వ్యాఖ్యానించినట్లు వాదనలు వినిపించడం చర్చనీయాంశంగా మారింది. తమ ఆధీనంలో ఉన్న శాఖలో తప్పులు జరిగితే తమదే బాధ్యత అనే కనీస ధర్మాన్ని ఆ అధికారి విస్మరించడం విడ్డూరం. ఈ తతంగంపై విచారణకు ఆదేశించిన తర్వాత ఏమైందో కానీ రెవెన్యూ అధికారులను సదరు విషయమై వివరణ కోరే ప్రయత్నం చేయగా ఒకరిపై ఒకరు నెపం నెట్టుకునే ప్రయత్నం చేయడం గమనార్హం. బుధవారం సాయంత్రం తహ సీల్దార్ అందుబాటులో లేకపోవ డంతో డీటీనీ విరణ కోరగా ఆర్ఐ మీద చెప్పడం, ఆర్ఐని ప్రశ్నిస్తే వీఆర్వో మీదకు తోయడం, వీఆర్వోను అడిగితే తనకు సంబంధం లేద¨నడం కొసమెరుపు. ఇదంతా ఒక ఎత్తైతే..మండలంలోని ఓ గ్రామస్థాయి నాయకుడు నకిలీ ధృవీకరణ పత్రాలు తయారుచేశారనే అభియోగాన్ని ఎదుర్కొంటున్న నెట్ సెంటర్ నిర్వహకులతో ఎటువంటి కేసు లేకుండా రెవెన్యూ అధికారులతో మా ట్లాడతానని రూ.30 వేలు వసూ లు చేసినట్లు ఆరోపణలు గుప్పు మనడం మరో విశేషం. ఈ నకిలీ మకిలీ విచారణ ఎటు దారితీ స్తుందో వేచి చూడాలి.

యాడికిలో చక్కర్లు కొడుతున్న నకిలీ జనన ధృవీకరణ పత్రాలు

అనంత ఉద్యాన సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

అనంత ఉద్యాన సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

పరికరాల పనితీరు తెలుసుకుంటున్న దృశ్యం

రాష్ట్ర మంత్రి, తోటి ప్రజా ప్రతినిధులతో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

నగరంలోని బళ్లారి రోడ్డులో ఉన్న ఎంవైఆర్ కన్వెన్షన్ హాల్‌లో బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో అనంత ఉద్యాన సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఉద్యాన శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రాజశేఖర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, జిల్లాలోని ఎమ్మెల్యేలతో కలిసి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన 13 స్టాల్స్‌ను మంత్రి పయ్యావుల కేశవ్, తోటి ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో ఏడు కంపెనీలతో ఎంఓయులు కుదుర్చుకోవడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ఫ్రూట్ బౌల్‌గా గుర్తింపు పొందిన మన అనంతపురాన్ని హార్టికల్చర్ రంగంలో మరింత అభివృద్ధి చేయుటకు పునాదిగా అనంత ఉద్యాన సమ్మేళనంకు శ్రీకారం చుట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఆమె వెంట ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, టిడిపి నాయకులు బిసి బాబు, పసుపుల శ్రీరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఇండియా"గా అనంతను తయారు చేయడమే లక్ష్యం

బ్రాండ్ అనంతపురం సృష్టించేందుకు కృషి చేయాలి

అనంత ఉద్యాన సమ్మేళనంలో రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి

(మొదటి పేజీ తరువాయి) అభినందిస్తున్నానన్నారు. ఒక చిన్న ప్రయత్నంతో అనంత ఉద్యాన సమ్మేళనం కార్యక్రమాన్ని మొదలుపెట్టామని, దాదాపు 64 సంస్థలు ఈ కార్యక్రమానికి హాజరయ్యాయన్నారు. జిల్లా రైతాంగానికి బాసటగా నిలబడడమే తమ ఉద్దేశమని, ఎన్నికల్లో ఉమ్మడి అనంత జిల్లాలో 14 స్థానాలకు అన్ని స్థానాలకు గెలిపించిన రైతాంగానికి తాము అండగా ఉంటామన్నారు. నారు పోసే దగ్గర నుంచి పంట ఉత్పత్తులను నమ్ముకునే వరకు రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటామన్నారు. జిల్లాలో మిరప, దానిమ్మ, సీతాఫలం లాంటి 24 పంటలు పండిస్తున్నారని, రైతు కష్టపడి పంట పండిస్తే సరైన మద్దతు ధర దక్కడం లేదని, వారిని ఆదుకుంటామన్నారు. అనంత జిల్లాను ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఇండియాగా తయారు చేయడమే తమ లక్ష్యం అని, బ్రాండ్ అనేది చాలా ముఖ్యమని, బ్రాండ్ ఆంధ్ర ప్రదేశ్ సాధనకు కృషి చేస్తామన్నారు. ఉద్యాన పంటల సాగులో బ్రాండ్ అనంతను సృష్టించాలన్నారు. పంటల నాణ్యత మరింత పెరగాలని, మంచి విత్తనాలు ఎన్నుకోవాలని, ఎగుమతి చేయడం చేయాలన్నారు. అరటి ఎగుమతి జరగాలని, ఇప్పటికే ట్రైన్ ల ద్వారా అరటిని ఎగుమతి చేస్తున్నారని, జిల్లా బ్రాండ్ ను సృష్టించడం చేయాలన్నారు. ఢిల్లీకి వెళితే మన జిల్లా కర్బూజాకు మంచి గుర్తింపు ఉందని, అలా సహజంగానే కర్బుజాకి బ్రాండింగ్ వచ్చిందన్నారు. మన జిల్లా ఉత్పత్తులు ఎక్కువ రోజులు నిలబడతాయన్నారు. ఇంతకుముందు 1995 96లో మొదటిసారి డ్రిప్ ప్రవేశపెట్టినపుడు అనేక విమర్శలు వచ్చాయని, అయినా ముందుకు వెళ్ళామని, గత నాలుగేళ్లుగా డ్రిప్ పంపిణీ ఆగిపోయిందని, మళ్లీ తాము ప్రవేశపెడుతున్నామని, ఉరవకొండలో సామూహిక ఇరిగేషన్ ప్రాజెక్టు కింద 50,000 ఎకరాలకు నీళ్ళందించే కార్యక్రమం చేపట్టామన్నారు. రైతు భారాన్ని తగ్గించి ఆదాయం పెంచి ముందుకు తీసుకోవడమే తమ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఆటోమేటిక్ వాల్వ్ సిస్టంలు, డ్రిప్, ఇతర పరికరాలు రైతులకు విస్తృతంగా అందిస్తామన్నారు. మెరుగైన టెక్నాలజీ ద్వారా రైతు శ్రమ తగ్గించి ఆదాయం పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. తమది రైతుల ప్రభుత్వమన్నారు. గత పాలకులు 9.74 లక్షల కోట్లు అప్పు పెట్టిపోయారని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని, ఏడు నెలల్లో ఎన్నో ఇబ్బందులు పడినా కోలుకుంటున్నామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తొందర్లోనే తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తామని, అన్నదాత సుఖీభవ పథకాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని, హంద్రీనీవా కాలువ ద్వారా నీళ్లు తీసుకువస్తామన్నారు. గత ఐదేళ్ల కాలంలో ఒక గంపమన్ను కూడా ఎత్తివేయలేదని, తాము అధికారంలోకి వచ్చిన ఐదు నెలల కాలంలోనే హెచ్ఎన్ఎస్ఎస్ కాలువపై జంగిల్ క్లియరెన్స్ చేస్తున్నామని, ఒక్క సీజన్లోనే హంద్రీనీవా కాలవ వెడల్పు పనులు చేపడతామన్నారు. అవకాశం ఉన్న ప్రతి ఎకరాకి నీళ్లు ఇవ్వాలనే తమ లక్ష్యమని, హంద్రీనీవా కాలవ వెడల్పు పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. అనంతపురం జిల్లా ఫ్రూట్ బాల్ ఆఫ్ ఇండియా గా మారుతుందని, ఖచ్చితంగా మీ పెట్టుబడులకు విలువ పెరుగుతుందన్నారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా రైతు జీవితంలో మార్పు చేస్తున్నామన్నారు. షేర్ మార్కెట్లో ఒడిదుడుకులు ఉన్నప్పటికీ రానున్న కాలంలో ఉద్యాన పంటలలో ఐటీ ఉద్యోగులు కూడా పెట్టుబడులు పెడితే మరిన్ని లాభాలు మరియు లాభాలు వస్తాయని, ఆ దిశగా ఐటి ఉద్యోగులు ముందుకు రావాలన్నారు. జిల్లాను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దుతున్నాం : జిల్లా ఇన్చార్జ్ మంత్రి మరియు రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీజీ.భరత్ ఈ సందర్భంగా వర్చువల్ గా జిల్లా ఇన్చార్జ్ మంత్రి మరియు రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీజీ.భరత్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దుతున్నామని, ఇప్పటికే మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతోందన్నారు. ఈ సమ్మేళనం ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు మరింత సహాయకారిగా ఉండేందుకు దోహదం చేస్తుందన్నారు. ఈ సమ్మేళనం ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చనాయుడు, జిల్లా కలెక్టర్ చాలా కృషి చేశారన్నారు. జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందిస్తున్న పథకాలు మరియు ప్రోత్సహకాల గురించి అధికారులు, ఈ సమ్మేళనంలో పాల్గొన్న వక్తల ద్వారా రైతులు తెలుసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అవార్డులు పొందిన వారికి అభినందనలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దేశంలోనే రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలిపేందుకుగాను కృషి చేస్తున్నారని, ఇందులో భాగంగా దామోస్ పర్యటనలో సైతం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు తీవ్ర కృషి చేశారని, దీని ద్వారా రాష్ట్రంలో మరిన్ని పరిశ్రమలు వచ్చేందుకు అవకాశం ఉందన్నారు. ఈ సమ్మేళనంలో చేసుకున్న ఎంఓయుల ద్వారా రైతులు ఇప్పటినుంచి సంవత్సర కాలంలో మెరుగైన ఫలితాలు చూడగలుగుతామన్నారు..జిల్లా నుంచి దాదాపు లక్ష టన్నుల అరటిని ఎగుమతి చేసే ప్రయత్నం మొదలు పెట్టాం : అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయ వర్చువల్ గా అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గా మారిన అనంతపురం జిల్లాలో ఉద్యాన పంటలను ప్రధానమైనవిగా భావిస్తూ రైతన్నలు కష్టపడి పంటలు పండిస్తూ హార్టికల్చర్ పరిశ్రమని దేశవ్యాప్తంగా విస్తరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దీనికి ఉదాహరణగా ఈరోజు జిల్లా నుంచి దాదాపు లక్ష టన్నుల అరటిని ఎగుమతి చేసే ప్రయత్నం మొదలు పెట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా 65 వేల టన్నుల అరటిని ఎగుమతి చేయడం జరుగుతోందని, దీనిలో ప్రభుత్వంలో కీలకమైన 3,000 కోట్ల రూపాయల టర్నోవర్ ని రైతులు ఇవ్వడం జరుగుతోందని, జిల్లా రైతాంగానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. వీటిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లాలో అత్యల్ప వర్షపాతం నమోదైనా కూడా రత్నాల్లాంటి పంటలు పండించి రతనాల సీమను తయారు చేయాలని లక్ష్యంతో ఉన్నారని, జిల్లాలో హార్టికల్చర్ ఎయిర్ పోర్ట్ ని ఏర్పాటు చేసి దేశంలోని వివిధ నగరాలకు వీలైనంత తొందరగా పండ్లను ఎగుమతి చేసే అవకాశం ఇచ్చి రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలనే ఆలోచనతో ముందుకు వెళుతున్నారన్నారు. అతి తొందరలో జిల్లాలో హార్టికల్చర్ ఎయిర్పోర్ట్ రాబోతు ందని తెలిపారు. జిల్లాలో మంచి పంటలు పండి సస్యశ్యామలం చేసేలా ప్రభుత్వం అవకాశం కల్పిస్తోందని, అనంత ఉద్యాన సమ్మేళనం ద్వారా అనేక నూతన పద్ధతులను తెలుసుకుని రైతులు ముందుకు వెళ్లాలన్నారు. గతంలో రుణాలు తీసుకున్న రైతుల వడ్డీని మాఫీ చేయాలని కోరారు...ప్రపంచ ప్రసిద్ధి చెందిన మార్కెట్లతో అనంతపురం మార్కెట్ ను ఏవిధంగా అనుసం ధానం చేయాలో ఆలోచించాలి : ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ అనంతపురం జిల్లా దశాబ్దాల కాలంగా పండ్ల తోటలకు ప్రసిద్ధి చెందిందన్నారు. జిల్లాలో పండే చీని, దానిమ్మ, ద్రాక్ష తదితర పంటలు జాతీయ మార్కెట్లో ఎంత ప్రసిద్ధిగాంచాయని, ఇటీవల కాలంలో అరటి, బొప్పాయి లాంటి పంటలు పెద్ద ఎత్తున ఉత్పత్తి అవుతున్నాయని వాటికి సరైన మార్కెట్ సౌకర్యం కల్పిస్తే అధిక ధరలు లభిస్తాయన్నారు. ఉద్యాన పంటలను ప్రోత్సహించేందుకు 2014 19 మధ్యకాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ వహించారన్నారు. దానివల్ల జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ఇక్కడికి వచ్చి ఉత్పత్తుల కొని అంతర్జాతీయ మార్కెట్లో విక్రయిస్తున్నారన్నారు. కొద్దిరోజుల కిందట తాడిపత్రి నుంచి బనానా రైలు పంపించడం జరిగిందని అనేక ఆవిష్కరణలు జరిగితే తప్ప ఉద్యాన పంటలకు అధిక ధరలు లభించే పరిస్థితి లేదన్నారు. ఇక్కడి నుంచి బెంగళూరు, హైదరాబాదు తదితర మార్కెట్లకు కాకుండా ప్రపంచ ప్రసిద్ధి చెందిన మార్కెట్లతో అనంతపురం మార్కెట్ ను ఏవిధంగా అనుసంధానం చేయాలో ఆలోచించాలని, దాని ద్వారా రైతులకు అధిక ధరలు లభించే అవకాశం ఉందన్నారు. వ్యవసాయం సహకార శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్ జిల్లా కలెక్టర్ గా పని చేశారని, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఇతర యువ అధికారుల టీం ఉందని, అనంత రైతుకు అంతర్జాతీయ మార్కెట్లో అధిక ధర లభిస్తుందని తాము నమ్ముతున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి సీఎం అయ్యారని, జిల్లా రైతాంగానికి డ్రిప్పు మరియు స్ప్రింక్లర్లు అందిస్తారనే నమ్మకం ఉందన్నారు. జిల్లాపై, రాయలసీమపై సంపూర్ణ అవగాహన ఉన్న వ్యక్తి మంత్రిగా ఉన్నారని, జిల్లా ఉత్పత్తులను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలన్నారు. పంట కోత తర్వాత మార్కెట్ కు తరలించే సమయంలో ఉన్న గ్యాప్ ను తొలగించాలని, ఉద్యానవన క్షేత్రానికి అనంతపురం జిల్లా పేరు మోసేలా అధికారులు కలిసికట్టుగా పని చేయాలన్నారు...టమోటా రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలి : గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం. ఈసందర్భంగా గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ, రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులను ఆదుకునే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. 2014 19 మధ్యకాలంలో రైతులకు రాయితీతో డ్రిప్పు పరికరాలను అందజేసి ఆదుకున్నారని గుర్తు చేశారు.ప్రస్తుతం కూడా వారికి సబ్సిడీతో డ్రిప్పు ,స్ప్రింకర్లను అందించే చర్యలు చేపడుతున్నారు. జిల్లాలో టమోటా పంటను ఎక్కువగా పండిస్తారని వారికి గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు .ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలి : కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలి నేని సురేంద్రబాబు ఈ సందర్భంగా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలి నేని సురేంద్రబాబు మాట్లాడుతూ, కళ్యాణదుర్గంలో 30 వేల ఎకరాలలో ఐదు లక్షల టన్నుల టమోటాను రైతులు సాగు చేశారన్నారు. ధరల హెచ్చుతగ్గుల సమయంలో వారి పంటను కాపాడుకోవడానికి రైతులకు ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. అలాగే ఈ ప్రాంతంలో పండే మామిడికి మంచి పేరు ఉందని, మామిడికి సైతం ప్రాసెసింగ్ యూనిట్ ను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే చింతపండు కూడా ఈ ప్రాంతంలో ఎక్కువగా పండుతుందని ఆ పంటను అధిక ధరలకు అందుకునేందుకు రైతులకు కోల్డ్ స్టోరేజ్ ను ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. అనంత ఉద్యాన సమయాలలో వివిధ కంపెనీలు స్టాల్స్ ని ఏర్పాటు చేశారని, వారి స్టాల్స్ ను నియోజకవర్గాలలో ఏర్పాటు చేస్తే ఆ కంపెనీల పరికరాలు,తదితర అంశాలపట్ల రైతులకు అవగాహన కలిగి వారికి మేలు కలుగుతుందన్నారు.రాయితీపై డ్రిప్పు మరియు స్ప్రింక్లర్లను ఐదు ఎకరాల నుంచి పది ఎకరాలకు పెంచి రైతులకు అందించాలి: రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత. ఈ సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ, రైతులకు రాయితీపై డ్రిప్పు మరియు స్ప్రింక్లర్లను ఐదు ఎకరాల వరకు ఇస్తున్నారని, వాటిని ఐదు ఎకరాల నుంచి పది ఎకరాలకు పెంచి అందించాలన్నారు. జిల్లాలో అరటి, చీని, బొప్పాయి, మిర్చి, టమోటా, దానిమ్మ, సీతాఫలం పంటలు పండిస్తున్నారు. జిల్లాలో గ్రోత్ ఇంజన్ గా గుర్తించిన పంటలతోపాటు సీతాఫలం, దానిమ్మలను కూడా చేర్చాలని ఆమె కోరారు. డ్రోన్ ద్వారా మందుల పిచికారి చేసేందుకు ఎకరాకు 630 రూపాయలు తీసుకుంటున్నారని, ఈ ధరను తగ్గించే ఏర్పాట్లు చేయాలన్నారు. కరవు ప్రాంతమైన అనంతపురం జిల్లా రైతులు లక్షలకు లక్షలు పెట్టుబడులు పెట్టి చీనీ, దానిమ్మ, ద్రాక్ష, బొప్పాయ, సీతాఫలం, టమోటా వంటి పంటలు సాగు చేస్తున్నారన్నారు. వీటి ఉత్పత్తులకు దేశంలోనే మంచి గిరాకీ ఉంటుందని అన్నారు. అయితే రైతులకు మార్కెటింగ్ సౌకర్యం సరిగా లేక దళారుల చేతిలో పడి మోసపోతున్నారన్నారు. ధరలు తగ్గిన సమయంలో టమోటా రైతులు నష్టపోకుండా మద్దతు ధర ప్రకటించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనంతపురం జిల్లాను హార్టికల్చర్ హబ్ గా తయారు చేయాలన్న ఉద్దేశంలో ఉన్నారని, అయితే రైతులు పండించిన పంటలకు సరైన మార్కెటింగ్ సౌకర్యం, ధరలు కల్పించినప్పుడే ఇది సాధ్యమవుతుందన్నారు. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఈ అంశాన్ని ప్రత్యేకంగా తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఉద్యానవన పంటలకు సరైన ధరలు లభిస్తే దేశంలోనే అనంతపురం జిల్లా రైతులు అగ్రగామిగా ఉంటారని ఆమె అభిప్రాయపడ్డారు. మరోవైపు ప్రకృతి వైపరీత్యాల కారణంగా ఉద్యానవన పంటలకు చాలా నష్టం వాటిల్లుతుందని, అలాంటి సమయంలో రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం ఈ సమ్మేళనం జిల్లా ఉద్యాన రైతులకు ఎంతో ఉపయోగపడు తుందని ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జిల్లాలో నిర్వహించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.అరటి ధరలు తగ్గిపోకుండా నివారణ చర్యలు తీసుకోవాలి : తాడిపత్రి మున్సిపల్ కమిషనర్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా తాడిపత్రి మున్సిపల్ కమిషనర్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, తమ ప్రాంతంలో అరటి పంట టిష్యూ కల్చర్ ద్వారా సాగు చేస్తున్నారన్నారు. కొన్ని సందర్భాల్లో అరటి ధరలు తగ్గిపోతున్నాయని, ఆ ధరలు తగ్గిపోకుండా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. అనంత ఉద్యాన సమ్మేళనం లాంటి మంచి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారని, దీన్ని ఇకపై కూడా కొనసాగించేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ ను అభినందిస్తూ శాలువాకప్పి ప్రత్యేకంగా సన్మానించారు. ..ఈ కార్యక్రమంలో స్పెయిన్, ఆల్గా ఎనర్జీ వైస్ ప్రెసిడెంట్ దేబబ్రత సర్కార్, వెంకట్రామన్నగూడెం వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ హెడ్ డా.రవీంద్ర, ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ మల్లారెడ్డి, ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, అడిషనల్ డైరెక్టర్ హరినాథ్ రెడ్డి, హార్టికల్చర్ డిడి నరసింహారావు, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఉమామహేశ్వరమ్మ, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, ఆర్డీఓ కేశవనాయుడు, నగరపాలక సంస్థ కమిషనర్ మల్లికార్జున, జడ్పి సిఈఓ ఆర్.రామచంద్ర రెడ్డి, సిపిఓ అశోక్ కుమార్, డ్వామా పిడి సలీమ్ భాష, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిపిఓ నాగరాజు నాయుడు, ఎన్ఐసి డిఐఓ రవిశంకర్, డీఎస్డిఓ ప్రతాపరెడ్డి, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, మార్కెటింగ్ ఏడి సత్యనారాయణ చౌదరి, హార్టికల్చర్ ఎడిఏ ఫిరోజ్ ఖాన్, చేనేత జౌళి శాఖ ఎడి శ్రీనివాస రెడ్డి, ఆయా శాఖల అధికారులు, రైతులు, వివిధ కంపెనీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం అభివృద్ధికి సహకరించండి

కలెక్టర్ కలిసిన మున్సిపల్ చైర్మన్

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

హిందూపురం మున్సిపల్ చైర్మన్ గా ఇటీవల ఎన్నికైన తెలుగుదేశం పార్టీకి చెందిన డిఇ రమేష్ కుమార్ బుధవారం పుట్టపర్తి వెళ్లి మర్యాద పూర్వకంగా జిల్లా కలెక్టర్ చేతన్ ను కలిశారు. హిందూపురం మున్సిపాలిటీ అభివృద్ధికి మీ వంతు సహకారం ఇవ్వాలని రమేష్ కలెక్టర్ ను అభ్యర్థించారు. రాజకీయ కార్యదర్శి శ్రీనివాసరావు, పలు వురు కౌన్సిలర్లు పాల్గొ న్నారు. అదేవిధంగా వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఆనంద్ మర్యాద పూర్వకంగా కలెక్టర్ ను కలిశారు.

. కలెక్టర్ తో సమావేశమైన మున్సిపల్ చైర్మన్



కలెక్టర్ ను కలిసిన ఆనంద్

ప్రారంభమైయిన శ్రీ కొండమీదవెంకటరమణస్వామి బ్రహ్మోత్సవాలు

కొండపైకి శ్రీవారి ఉత్సవమూర్తులు

బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

శ్రీ కొండమీదవెంకటరమణస్వామి బ్రహ్మోత్సవాలు బుదవారం ప్రారంభమైయినవి ఈ కార్యక్రమానికి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ, గ్రామ సర్పంచు పార్వతి, జడ్పిటీసీ నీలం భాస్కర్,ఎంపీపీ సునీత మాజి సర్పంచులు ఎస్.నారాయణస్వామి, లక్ష్మినారాయ ణ,గ్రామ పెద్దలు, పాల్గొన్నా రు.శ్రీ వెంకట రమణ స్వామి స్వయంగా వెలసిన స్థానం దేవరకొండ అగ్రభా గం భక్తుల కోరికను తీర్చు కల్పతరు వుగా, అనాధరక్షకుడు టగా, ఆర్తత్రా ణపరాయణుడుగా వెలసినస్వా మియే ఈ కొండమీదరా యుడు,కొ ండ లలో నెలకొన్న కోనేటిరాయుడు ఆ తిరుమల శ్రీనివాసుడు, దేవరకొండపై నెలకొన్న కోనేటిరాయుడు ఈ కొండమీదరాయుడు,అనేక వందల సంవత్స రాల నుండి ఈ స్వామికి ఉత్సవములు,నిత్యపూజలు జరుగుతున్నట్లు స్థానిక ప్రజల వలన తెలుస్తూంది.ఇది అనంతపురం జిల్లా మండల కేంద్రమైన బుక్కరాయసముద్రం గ్రామానికి సుమారు 2 కిలో మీటర్లు దూరంలో దేవరకొండ ఉంది.దేవరకొండ శిఖరభాగాన పుట్టశిలకే వెలసిన స్వామి కొండమీదరా యుడు .శ్రీ లక్ష్మీసహిత వేంకటేశ్వరుడే కొండమీద నెలకొన్నాడు. కాబట్టి కొండ మీదరాయుడుగా భక్త జనావళిచేత పూజింపబడుతున్నాడు. శ్రీవారికి యేటేట రథోత్సవం ఇతర ఉత్సవాలు దాదాపు 9రోజులు జరుగుతాయి ప్రతి సంవత్సరం మాఘశుద్ధ పౌర్ణమి రోజున రథోత్సవం జరుగుతుంది.మాఘ శుద్ధ అష్టమి నుండి బహుళ విధియ వరకు ఒక్కోరోజు ఒక్కొక్క వాహనం పై అధిరోహింపచేసి స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగిస్తాను. పూర్వం ఈ దేవరకొండమీద గార్గేయ మహర్షి తపస్సు చేసినాడనీ ఆయన నిరంతరం తప:ఫలముగా శ్రీ వేంకటేశ్వస్వామి ప్రత్యక్షమై ఆయన కోర్కెలను తీర్చినాడనీ,ఈ కొండమీదనే స్థిరంగా నిలిచిపోయినాడనీ ప్రతీతి శిలారూపంలో వున్నస్వామి భక్త పరాధీనుడు మనకు నిరంతరం సాక్షాత్కరిస్తున్నట్లు కనిపిస్తుంది.స్వామి వారు వేంచేసి వుండే స్థలానికి వెనుకవైపు ఒక గుహవుంది ఈ గుహ ప్రవేశద్వారం చిన్నగా మొదట కన్పించినా రానురాను చాలా విశాలంగా వుందనీ ఆ ప్రదేశమంతా మిక్కిలి కాంతివంతంగా విరాజిల్లుతూందని చెబుతారు.శ్రీవారికి మాఘ మాసాన తొమ్మిదిరోజులు జరిగే ఆత్సవాల్లో మొదటి రోజు ఫిబ్రవరి 5 ఉత్సవ విగ్రహాన్ని దేవరకొండ పైకి తీసుకువెళుతారు,6న అక్కడే గార్గేయ గృహంలోని మూలవిరాట్టుతో పాటు శ్రీ వారికి పుణ్యహచవనం ,ధ్వజారోహణం,అంకురార్పణం,సవకలశ స్థాపనం చేసి తర్వాత సాయింకాలం ఉత్సవ విగ్రహాలను బుక్కరాయ సముద్ర గ్రామానికి తీసుకొన